www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 133 ఆదివారం, సెప్టెంబర్ 27, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

## – ప్రధాని పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు: సీఎం రేవంత్‌రెడ్డి

**రంగారెడ్డి, సెప్టెంబర్26 :** మౌనమునిలా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో శనివారం మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి



విశిష్ట సేవలు అందించారని రేవంత్‌రెడ్డి కొనియాడారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేలా కీలక ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ మిగతా2లో...




# 30న ఇండియా బ్లాక్ కీలక భేటీ

## - సీఈసీ వ్యవహారం, 'సర్'పై ఉమ్మడి కార్యాచరణకు కసరత్తు

**న్యూఢిల్లీ:సెప్టెంబర్26 :** ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో ఇండియా బ్లాక్ కీలక సమావేశానికి సిద్ధమైంది. సెప్టెంబరు 30న న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ పార్టీల నేతలు సమావేశం కానున్నట్లు నవతెలంగాణ తెలిపింది. ఎన్నికల కమిషన్ వ్యవహారంపై భవిష్యత్ మిగతా2లో...

# అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

**తెలంగాణలో 5,008 కేంద్రాల ఆధునీకరణకు చర్యలు**

**రూ.30.04 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి:కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్26 :** తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 'సక్షమ్ అంగన్‌వాడీ' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 5,008 కేంద్రాలను ఆధునీకరించేం దుకు రూ.30.04 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి వెల్లడించారు.ఆధునీకర ణలో భాగంగా చిన్నారులకు అనువైన వాతావరణం, మిగతా2లో...




# ఈసీనెట్‌పై సమీక్షకు ఈసీ ఆదేశం

- సీనియర్ డిప్యూటీ ఈసీ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- ఎస్ఐఆర్‌పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనన్న ఎన్నికల సంఘం


2లో

# తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ

## – రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనితకు కేసీఆర్ నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్26 :** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెకు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, ధిక్కార స్ఫూర్తికి చాకలి ఐలమ్మ నిలువెత్తు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నాటి రాచరిక, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా మిగతా2లో...



# నవంబర్ తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు : ట్రంప్

**వాషింగ్టన్ సెప్టెంబర్26 :** కాల్పుల విరమణ కోసం ఇరాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. నవంబరులో అగ్రరాజ్యంలో జరగనున్న మధ్యంతర ఎన్నికల తర్వాత , టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు సిద్ధమవ్వాలని ట్రంప్ భావిస్తున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. మిగతా2లో...

# కాంగ్రెస్ నేతలకు సవాల్

- 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ
- లక్ష మంది జన సమీకరణకు ఏర్పాట్లు.. వెయ్యి బస్సులు



**సిరిసిల్ల,సెప్టెంబర్26 :** ప్రజా పాలనకు వెయ్యి రోజులు దాటిన సందర్భంగా ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ కాంగ్రెస్ నేతలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 'చలో సిరిసిల్ల' పేరుతో చేపడుతున్న కార్యక్రమంలో సీఎం పాదయాత్రతో పాటు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సభకు లక్ష మంది జనాన్ని సమీకరించాలని మిగతా2లో...

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటన**
**ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా తీసుకెళ్తామని వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్26 :** ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రత్యక్షంగా పోటీ చేస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. త్వరలో తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రధాన అంశాలుగా తీసుకుని మిగతా2లో...

# యాదాద్రి విద్యుత్ కేంద్రం నుంచి రోజుకు 14 కోట్ల యూనిట్ల విద్యుత్

## - ఆరు నెలల్లో పూర్తి స్థాయి ఉత్పత్తికి సన్నాహాలు



2లో

# విజయవంతంగా గణేశ్ నిమజ్జనాలు

## - ప్రశాంతంగా ముగిశాయి.. సీపీ సజ్జనార్


2లో

# నవంబర్ తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు : ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ఓడరేవులపై అమెరికా తమ దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే , దానికి బదులుగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడంతోపాటు అణు చర్చలను పునరుద్ధరిస్తామని టెహ్రాన్ ప్రతిపాదించింది.

ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఈ శాంతి ప్రణాళికను అగ్రరాజ్యానికి తెలియజేశామని , దీనిపై ఒప్పందం కుదిరితే హర్మూజ్‌ను ఏడు రోజుల్లో తిరిగి తెరుస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే దీనిపై ట్రంప్ విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, హర్మూజ్ పేరుకు బదులుగా ట్రంప్ జలసంధి అని రాసి ఉన్న మ్యాప్ ఫోటోను ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం హర్మూజ్‌లో అమెరికా దిగ్బంధనంతోపాటు ఇరాన్ ఆంక్షలు అమల్లో ఉన్నాయి.

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలోనూ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సీఎం పేర్కొన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేయడంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకారం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు.

మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో విద్యా హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ--పునరావాస చట్టం వంటి కీలక చట్టాలు అమల్లోకి వచ్చిన విషయాన్ని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. భూమిలేని పేదలకు కూడా పరిహారం అందేలా పునరావాస చట్టం ద్వారా హక్కులు కల్పించారని తెలిపారు.మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం ఢిల్లీలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం కోరారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలను, దేశానికి అందించిన కృషిని భావితరాలకు గుర్తుచేసే అవకాశం ఏర్పడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత సదుపాయాలు, ఆరోగ్యంపోషణకు అవసరమైన వసతులను అభివృద్ధి చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలుగానే కాకుండా చిన్నారుల ప్రాథమిక విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలిచేలా చర్యలు చేపట్టనున్నారు.రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక వసతుల మెరుగుదలకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాదిలో 5,938 కేంద్రాలకు మరుగుదొడ్లు, 3,815 కేంద్రాలకు తాగునీరు, 14,271 కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.అంగన్‌వాడీల బలోపేతంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు ఆరేళ్లలోపు పిల్లలకు ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు మెరుగ్గా అందే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయి.

# 30న ఇండియా బ్లాక్ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణతో పాటు పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరుతూ పార్లమెంట్‌లో మరోసారి నోటీసు ఇచ్చే అంశాన్ని కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. ‘సర్’ అమలు, ఎన్నికల సంఘం నిర్ణయాలపై తమ అభ్యంతరాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిపక్ష పార్టీలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి.

**‘సర్’పై ఉమ్మడి వైఖరికి కసరత్తు**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘంలోనే ‘సర్’కు సంబంధించిన కొన్ని నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు వచ్చిన వార్తలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 30న జరిగే సమావేశంలో ఈ అంశంపై ఉమ్మడి వైఖరిని ఖరారు చేసే అవకాశముంది.ఎన్నికల కమిషన్ వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం కోసం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇండియా బ్లాక్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలతో ఆయన చర్చలు జరిపి సమావేశానికి అనుకూలత సాధించే ప్రయత్నం చేస్తున్నట్లు నవతెలంగాణ పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు పలువురు నేతలతోనూ ఆయన సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది.

**దేశవ్యాప్త ఆందోళనలపై చర్చ**

ఎన్నికల కమిషన్ పనితీరు, ‘సర్’పై ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నిరసనలు నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు జరిగినట్లు సమాచారం. జమ్మూకాశ్మీర్, అసోం, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, మణిపూర్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాల్లోనూ నిరసనలు నమోదయ్యాయి. సెప్టెంబరు 30 సమావేశంలో దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణ, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహం, ‘సర్’పై ఉమ్మడి వైఖరి తదితర అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఆర్‌జేడీ, డీఎంకే, ఆప్ తదితర పార్టీల అగ్రనేతలు సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**మరోసారి తొలగింపు నోటీసుపై కసరత్తు**

జ్ఞానేష్ కుమార్‌పై పార్లమెంట్‌లో మరోసారి తొలగింపు నోటీసు ఇచ్చే అంశంపైనా ప్రతిపక్ష పార్టీలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసు సమర్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ‘సర్’ అమలుపై తమ అభ్యంతరాలను ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇక సెప్టెంబరు 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఎన్నికల కమిషన్ అంశంతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. అనంతరం సెప్టెంబరు 30న జరిగే ఇండియా బ్లాక్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ

(మొదటి పేజీ తరువాయి)

రైతాంగ హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.భూస్వాముల ఆధిపత్యాన్ని ఎదురించి ప్రజల హక్కుల కోసం ఐలమ్మ పోరాడారని కేసీఆర్ గుర్తుచేశారు. అణచివేతకు గురైన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన ధైర్యం, న్యాయపోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం, బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సామాజిక న్యాయానికి ప్రేరణగా నిలిచిందన్నారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ సాధన ఉద్యమంలో ధిక్కార భావన కొనసాగిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఆమె పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు తమ ప్రభుత్వ హయాంలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించామని తెలిపారు.ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా రైతాంగం, మహిళలు, శిశువులు, బహుజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, కులవృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# ఈసీనెట్‌పై సమీక్షకు ఈసీ ఆదేశం

**న్యూఢిల్లీ:సెప్టెంబర్26 :**

ఈసీనెట్ వ్యవస్థ పనితీరుపై సమీక్ష చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో ఏర్పాటయ్యే ఈ కమిటీలో ఐఐటీ లేదా ఐఐఐటీకి చెందిన స్వతంత్ర నిపుణుడిని కూడా చేర్చనున్నారు. ఈసీనెట్ సంబంధిత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుందా అనే అంశాన్ని కమిటీ పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నేపథ్యంలో ఈసీనెట్, ఓటరు నమోదు ప్రక్రియపై వివాదం నెలకొన్న సమయంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈసీనెట్‌లో రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులకు వారి చట్టబద్ధ అధికారాలకు అనుగుణంగా పాత్ర ఆధారిత ప్రాప్యత ఉందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్‌లో ఇప్పటికే పలు మార్పులు చేసినట్లు తెలిపింది.ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని ఉత్తర్వులు, షెడ్యూళ్లను ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ పేర్కొంది. 2025 జూన్ 24న జారీ చేసిన ఎస్ఐఆర్ ఉత్తర్వును సుప్రీంకోర్టు 2026 మే 27న సమర్థించిందని తెలిపింది. ఎస్ఐఆర్‌పై కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయంటూ వచ్చిన కథనాల నేపథ్యంలో ఈసీ ఈ వివరణ ఇచ్చింది.ఇదే సమయంలో ఎస్ఐఆర్‌లో నోటీసులు అందుకున్న ఓటర్లకు ప్రక్రియను సులభతరం చేసే చర్యలను కూడా ఈసీ ప్రకటించింది. అవసరమైన పత్రాల సేకరణకు బూత్ స్థాయి అధికారులు సంబంధిత ఓటర్ల ఇళ్లకు వెళ్లేలా నిర్ణయించింది. ఢిల్లీ, మహారాష్ట్రలో క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలు గడువును పొడిగించడంతో పాటు భవిష్యత్తులో ఎన్నికల సంఘం సమావేశాల అజెండాను ముందుగానే సభ్యులకు అందించి, సమావేశ నిర్ణయాల వివరాలను నమోదు చేయాలని నిర్ణయించింది. ఈసీనెట్, ఓటరు జాబితా నిర్వహణకు సంబంధించిన అధికారాలపై ఇటీవల ఎన్నికల కమిషనర్ల మధ్య అభ్యంతరాలు వ్యక్తమైనట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో తాజా సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సంఘం మాత్రం తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నారు.ఖైరతాబాద్ స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది. దానం అనర్హతకు సంబంధించిన పరిణామాల నేపథ్యంలో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే సమయాన్ని బట్టి ఎన్నిక నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి.ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కవిత వ్యాఖ్యానించారు. ఈ అంశంపై కాంగ్రెస్‌పై ఆమె విమర్శలు చేశారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రి యలో గందరగోళం ఉందని, రీ-ఎడిట్ అవకాశం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొని, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వంపై కూడా కవిత పలు విమర్శలు చేశారు. ఫామ్‌హౌస్‌ల అంశంతో ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆరోపించారు. తాను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన ఆస్తుల వివరాలకు సంబంధించి ఆరోపణలు నిరూపిస్తే ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తానని పేర్కొన్నారు. ఖైరతా బాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# యాదాద్రి విద్యుత్ కేంద్రం నుంచి రోజుకు 14 కోట్ల యూనిట్ల విద్యుత్

## • ఆరు నెలల్లో పూర్తి స్థాయి ఉత్పత్తికి సన్నాహాలు

**హైదరాబాద్,సెప్టెంబర్26:** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి తాప విద్యుత్ కేంద్రాన్ని పూర్తి స్థాయి సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు చర్యలు వేగవంతం చేశారు. ఈ కేంద్రం నుంచి రోజుకు సుమారు 14 కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.యాదాద్రి తాప విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదు ఉత్పత్తి విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంది. అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

**దసరాలోపు పూర్తి స్థాయి ఉత్పత్తి**

యాదాద్రి విద్యుత్ కేంద్రంలో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి దసరాలోపు అన్ని విభాగాల నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇప్పటికే కొన్ని విభాగాల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

**బొగ్గు సరఫరాపై ప్రత్యేక దృష్టి**

యాదాద్రి విద్యుత్ కేంద్రం నిరంతరాయంగా పనిచేయాలంటే అవసరమైన నాణ్యమైన బొగ్గు సరఫరా అత్యంత కీలకం. అందువల్ల కేంద్రానికి అవసరమైన బొగ్గును తగినంత పరిమాణంలో అందుబాటులో ఉంచేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. మహానది బొగ్గు క్షేత్రాలు, బొగ్గు సంస్థల నుంచి అవసరమైన బొగ్గును సమీకరించే అంశంపై దృష్టి సారించారు.ముఖ్యమంత్రి విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్షలో యాదాద్రి విద్యుత్ కేంద్రం పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన బొగ్గు, ఇతర వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఊతం**

రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యవసాయం, గృహ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం కూడా క్రమంగా పెరుగుతోంది.

ఈ పరిస్థితుల్లో యాదాద్రి విద్యుత్ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తికి మరింత బలం చేకూరనుంది. రోజుకు 14 కోట్ల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం అందుబాటులోకి రావడం ద్వారా భవిష్యత్తులో పెరిగే విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడనుంది.యాదాద్రి విద్యుత్ కేంద్రంతో పాటు రాష్ట్రంలోని ఇతర తాప విద్యుత్ కేంద్రాల్లోనూ ఉత్పత్తిని పెంచేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అందుబాటులో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవడంతో పాటు విద్యుత్ కేంద్రాల్లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# కాంగ్రెస్ నేతలకు సవాల్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు.జిల్లాలోని మండలాల వారీగా కాంగ్రెస్ ముఖ్య నేతలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వరుసగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సభకు ప్రజలను తరలించే ఏర్పాట్లు, పాదయాత్రలో పాల్గొనే వారి సమీకరణ, ఇతర నిర్వహణ అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి జన సమీకరణ కోసం సుమారు వెయ్యి బస్సులను వినియోగించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డులోని ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా మీదుగా చేనేత చౌక్ నుంచి రగుడు సమీపంలోని సభా ప్రాంగణం వరకు సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. సిరిసిల్ల, కోనరావుపేట ప్రాంతాల నుంచి రెండు వేల మందికి పైగా పాదయాత్రలో పాల్గొనేలా సన్నాహాలు చేస్తున్నారు.సభా ఏర్పాట్లను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో పాటు ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావులు పరిశీలించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.

**రాజకీయంగా ఆసక్తి**

సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బలమైన రాజకీయ ప్రాబల్యం ఉండటంతో కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఈ సభపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ నిర్వహిస్తుండటంతో కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. జిల్లాలో కొనసాగుతున్న జన సమీకరణ, సన్నాహక సమావేశాలతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఇటీవల సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించిన భూముల వ్యవహారాలు, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన భూ ఆక్రమణలపై విచారణ అంశాలు కూడా రాజకీయంగా చర్చకు వచ్చాయి.

# విజయవంతంగా గణేశ్ నిమజ్జనాలు

**హైదరాబాద్:సెప్టెంబర్26 :** నగరంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. నిమజ్జనాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.గణేశ్ శోభాయాత్రలు, నిమజ్జనాల సందర్భంగా పోలీసు సిబ్బంది నిరంతరం విధుల్లో పాల్గొన్నారని సీపీ తెలిపారు. ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణేశ్ విగ్రహాల నిమజ్జనాలను పోలీసులు సమన్వయంతో పర్యవేక్షించారని సజ్జనార్ తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించడం వల్లే నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.నిమజ్జనాల్లో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు, గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ పండుగలు, ప్రజా కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తుందని సజ్జనార్ పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ సమస్యలను సీడబ్ల్యూసీ దృష్టికి రేవంత్

## - 29 న ఢిల్లీకి సీఎం



**హైదరాబాద్ :సెప్టెంబర్26:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ నెల 29న ఢిల్లీ వెళ్లనున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించనున్నారు. ఓటర్లకు నోటీసులు, పత్రాల సమర్పణ, ఓటర్ల జాబితా సవరణలో ఎదురవుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ అనుసరించాల్సిన తదుపరి కార్యాచరణపై కూడా చర్చించే అవకాశం ఉంది.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చిట్యాల చాకలి ఐలమ్మ

**-- శోభనా కాలనీలో ఘనంగా జయంతి వేడుకలు**

**-- ఫతేనగర్ లో నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**బాలానగర్ సెప్టెంబర్ 27 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ వీరవనిత, తొలి తరం తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఫతేనగర్ డివిజన్ శోభనా కాలనీలో ఘనంగా నిర్వహించారు. శోభనా కాలనీ ధోబీఘాట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, కుల పెద్దలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.కార్యక్రమంలో బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు. అలాగే రజక సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి అశోక్, బాగయ్య, శ్రీనివాస్, జహంగీర్ తదితరులతో పాటు కుల పెద్దలు, రజక సంఘం సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐలమ్మ సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమెకు ఘన నివాళులు అర్పించారు. చిట్యాల ఐలమ్మ ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సేవా సమితి చేయూత

**- పదకొండో రోజు కర్మకు నిత్యావసర సరుకుల అందజేత**

**- మానవ సేవే మాధవ సేవగా ముందుకు సాగుతున్న సభ్యులు**



**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి 'మానవ సేవే మాధవ సేవ' అన్న నినాదాన్ని ఆచరణలో చూపించారు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు. ఎన్టీపీసీలోని పీకె రామయ్య కాలనీకి చెందిన కార్మికుడు కేత్రీ ఇటీవల మృతి చెందారు. ఆదివారం నిర్వహించనున్న పదకొండో రోజు కర్మకు కుటుంబ సభ్యులు సహాయం కోరగా.. సమితి సభ్యులు తక్షణమే స్పందించారు. మృతుడి భార్య శంకరమ్మ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సభ్యులు శనివారం బియ్యంతో పాటు కర్మకు అవసరమైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఆపద సమయంలో తమ వంతు సాయం అందించి నిరుపేద కుటుంబానికి భరోసా కల్పించారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందించడమే నిజమైన సేవ అన్న స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గాధం సరితలక్ష్మి, కంపెల సుశీల, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేద కుటుంబాలకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న సమితి సభ్యులను అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ అభినందించారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆమెతోపాటు సభ్యులు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్యాల ఐలమ్మ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి.

**సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ**



**బాలానగర్ సెప్టెంబర్ 27 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లిలో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని తూర్పు కమాన్ వద్ద సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. భూస్వాములు, జమీందారులు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల హక్కులు, మానప్రాణాల పరిరక్షణ కోసం ఐలమ్మ ఎన్నో పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఐలమ్మ సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతిని కేవలం జయంతి వేడుకగా కాకుండా, ఆమె పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే సందర్భంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కే. మనోచారి, గంగన్న తదితరులు పాల్గొని చిట్యాల ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు.

# విఘ్నేశ్వరుడికి ఘన వీడ్కోలు

**- అంగరంగ వైభవంగా తారకరామ యూత్ అసోసియేషన్ గణేష్ నిమజ్జనం**

**- రూ. విజయ్ సింగ్ చౌహాన్ 55000, వెంకటేశ్వర్లు(వేణు ) 48000 కు ఏకదంతుని లడ్డూను దక్కించుకున్న**





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 26, (పీపుల్స్ న్యూస్):**
తారకరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో ఉత్సవాలు సందడిగా సాగాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఏకదంతుని లడ్డూను అజయ్ సింగ్ చౌహాన్ 55000, మూషిక వాహన లడ్డూను వెంకటేశ్వర్లు (వేణు) 48000 కు దక్కించుకున్నారు. అనంతరం లడ్డూ దక్కించుకున్న వారిని నిర్వాహకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం గణనాథుడిని పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగించి, సూరారం చెరువులో నిమజ్జనోత్సవానికి తరలించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తారకరామ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సయ్యద్ రషీద్ భాయ్,నర్సింగ్ రావు, మహమ్మద్ రషీద్ అలీ, మధుసూదన్, హరికృష్ణమోహన్,కిరణ్ కుమార్,రాధాకృష్ణ,ఓం ప్రకాష్ ,సాయి కిరణ్,మధురుషి, హరిప్రసాద్, వెంకటేష్,అమృత్,సందీప్, నవీన్ చారి,అజయ్,వేణు,కరీం,కిషోర్, రాజు,రాకేష్,మనోజ్,సుజిత్, సురేష్,నరేందర్,దుర్గాప్రసాద్, వినోద్,యాదగిరి ,సృజన్,వంశీ,గౌరవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: కాంగ్రెస్ డిమాండ్

**● ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరపాలి**

**● మదన్ మోహన్**



**బాలానగర్ సెప్టెంబర్ 27 ( పీపుల్స్ న్యూస్)**
:ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి వ్యక్తం చేసిన అభ్యంతరాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన కోరారు.
ఇటీవల 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం, గత పది నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు--పునరుద్ధరణ, ఓటరు నమోదు ఫారం--6లో మార్పులు, ఓటర్ల జాబితాల సమాచార వ్యవస్థ నిర్వహణ వంటి కీలక అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆ కథనం పేర్కొంది. ఫారం--6 మార్పులపై అభ్యంతరాలుకొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం--6లో ప్రత్యేక సవరణలపై కూడా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మదన్ మోహన్ తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం, ఫారం--6లో గత ప్రత్యేక ఓటర్ల జాబితాలో దరఖాస్తుదారుడి పేరు లేదా తల్లిదండ్రులు, తాతముత్తాతల పేర్లు ఉన్నాయా అనే వివరాలను కోరే అంశాన్ని చేర్చారు. ఈ మార్పును చట్టపరమైన నిబంధనలను సవరించకుండా చేయడం సరికాదని కమిషనర్లు అభిప్రాయపడినట్లు నివేదిక వెల్లడించింది.

**-- ఓటర్ల జాబితాల నిర్వహణపై ప్రశ్నలు......**
ఓటర్ల జాబితాలకు సంబంధించిన సమాచార వ్యవస్థపై అధికారాల కేంద్రీకరణ జరుగుతోందన్న ఆందోళనలను కూడా ఇద్దరు కమిషనర్లు వ్యక్తం చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాల్లో క్షేత్రస్థాయి ఎన్నికల అధికారుల పాత్ర, సమాచార వ్యవస్థపై నియంత్రణ తదితర అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ గతంలో రాహుల్ గాంధీ లేవనెత్తిన 'ఓటు చోరీ' ఆరోపణలపై మరింత పారదర్శకమైన వివరణ అవసరమని డిమాండ్ చేస్తోందని మదన్ మోహన్ అన్నారు. అయితే, ఈ ఆరోపణలు రాజకీయంగా వివాదాస్పదంగా ఉన్నాయని, వాటిపై ఎన్నికల సంఘం అధికారిక వివరణ కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘంలోని మొత్తం నిర్ణయాలన్నీ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతోనే జరిగాయని ఎన్నికల సంఘం వర్గాలు స్పష్టం చేసినట్లు మరో నివేదిక తెలిపింది.

**-- కాంగ్రెస్ ఆరు ప్రధాన డిమాండ్లు........**
ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున మదన్ మోహన్ ఆరు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చారు: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ఎన్నికల కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై నిష్పక్షపాత, సమగ్ర విచారణ జరపాలి.
ఎన్నికల కమిషనర్ల మధ్య జరిగిన అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు, అభ్యంతరాలకు సంబంధించిన రికార్డులను బహిర్గతం చేయాలి.
ఓటర్ల జాబితాలపై సమగ్ర సమీక్ష, పారదర్శక పరిశీలన చేపట్టాలి.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాహుల్ గాంధీ తదితరులు చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలపై ఆధారాలతో స్పష్టమైన వివరణ ఇవ్వాలి.ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి ఎన్నికల సంఘం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన రాజ్యాంగ సంస్థ అని మదన్ మోహన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలవాలంటే ఎన్నికల సంఘం నిర్ణయాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని అన్నారు. బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన పరిణామాలపై కూడా ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగిస్తోందన్న ఆరోపణలను కూడా ఆయన చేశారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత పక్షాల వివరణలు, అధికారిక ఆధారాలను కూడా ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలంటే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలి. ఎన్నికల సంఘం రాజకీయ ప్రభావాలకు అతీతంగా స్వతంత్రంగా పనిచేయాలి. ఓటర్ల హక్కులకు సంబంధించిన ఎలాంటి సందేహాలకైనా స్పష్టమైన సమాధానం ఇవ్వాలి" అని మదన్ మోహన్ అన్నారు.

# ఏజే కేఫ్ జోన్ గ్రాండ్ ఓపెనింగ్

**ఖమ్మం : సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
అమరావతి రోడ్ ఎదురుగా మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏజే కేఫ్ జోన్ గ్రాండ్ ఓపెనింగ్ శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా సెప్టెంబర్ 26, 2026 శనివారం ఉదయం 9 గంటలకు ఏజే కేఫ్ జోన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.కేఫ్‌లో వివిధ రకాల రుచికరమైన కాఫీలు, స్నాక్స్, రిఫ్రెష్‌మెంట్స్ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి తమను ఆశీర్వదించాలని ఏజే కేఫ్ జోన్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు కోరారు.
సంప్రదించవలసిన ఫోన్: 95421 53384

# కుబీర్ మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రేడింగ్ ప్రమాణాలపై శిక్షణ



**ముధోల్ (కుబీర్), సెప్టెంబర్ 26**
కుబీర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ), గ్రామ సంఘాలు (వీఓ), మండల సమాఖ్య (ఎంఎస్) కార్యవర్గ సభ్యులకు సంఘాల పనితీరు, గ్రేడింగ్ ప్రమాణాలపై శనివారం ఒక రోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఓరగల్లు మహా సమాఖ్య ప్రతినిధులు, సీనియర్ సీఆర్‌పీలు డి. శోభారాణి, బి. పుష్పలత హాజరై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘాల పనితీరును మెరుగుపరచడం, రికార్డులను పక్కాగా నిర్వహించడం, గ్రేడింగ్ విధానాలపై సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సెర్ప్ నిబంధనల ప్రకారం స్వయం సహాయక సంఘాల గ్రేడింగ్‌కు ప్రత్యేక విధానాలు ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని అధికారిక నివేదికలను ఉటంకిస్తూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో సామూహిక మరుగుదొడ్లు.. పట్టించుకునే వారేరీ?

- కార్మికనగర్, అమృతనగర్ తాండ .ఫతేనగర్ అక్షయ్ ఎంక్లేవ్ లో అధ్వానంగా పారిశుధ్య పరిస్థితులు....
- నిర్వహణ లేక నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు.. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు తప్పని అవస్థలు
- అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని బస్తీవాసుల డిమాండ్



**బాలానగర్ సెప్టెంబర్ 27 ( పీపుల్స్ న్యూస్)**
:మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని కార్మిక నగర్, అమృతనగర్ తండా ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మారుతున్నాయని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక వసతుల్లో ఒకటైన మరుగుదొడ్ల పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతు న్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని మరుగుదొడ్లలో తలుపులు, గోడలు, ఇతర నిర్మాణ భాగాలు దెబ్బతినగా, మరికొన్ని చోట్ల నీటి వసతి లేక పోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం సమస్యలు నెలకొన్నాయని చెబుతున్నారు.

**-- ముఖ్యంగా మహిళలకు నరకయాతన......**
మరుగుదొడ్లు వినియోగానికి అనువుగా లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో వాటి చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకుపోవడం, దుర్వాసన రావడం వంటి సమస్యలు కూడా తలెత్తుతున్నాయని బస్తీవాసులు అంటున్నారు. దీంతో ప్రజారోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-- నిర్మించారు.. నిర్వహణ మరిచారు!.....**
ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను క్రమం తప్పకుండా శుభ్రపరచడం, చిన్నపాటి మరమ్మతులు చేపట్టడం, నీటి సరఫరా కల్పించడం వంటి కనీస నిర్వహణ చర్యలు లేకపోవడంతో అవి క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రజల కోసం నిర్మించిన వసతులు వినియోగానికి లేకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని వారు విమర్శిస్తున్నారు.

**-- మురుగు దొడ్ల నిర్వహణ తక్షణ చర్యలు చేపట్టాలి......**
కార్మికనగర్, అమృతనగర్ తండా ప్రాంతాల్లోని సామూహిక మరుగుదొడ్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి, నీటి సరఫరా, విద్యుత్ దీపాలు, తలుపులు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను పునరుద్ధరించా చాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్ర పరిచేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి, నిర్వహణ బాధ్యతను పక్కాగా అమలు చేయాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా మహిళల గౌరవం మరియు భద్రతకు సంబంధించిన అంశంగా దీనిని పరిగణించి అధికారులు తక్షణమే స్పందించాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చి, పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# నిర్మల్‌లో భూసమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే తేల్చేయాలని కలెక్టర్ ఆదేశాలు**



**ముధోల్ (నిర్మల్),సెప్టెంబర్ 26:** జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను గట్టిగా ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ,సర్వే శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన"భూభారతి దరఖాస్తుల పరిష్కారం – రీ-సర్వే ప్రక్రియ"పై ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఏ ఏ మండలాల్లో ఎక్కువ ఫైళ్లు నిలిచిపోయాయో వాటిపై ప్రత్యేక నివేదికను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువు ముగిసినా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సరిహద్దు వివాదాలను స్థానిక రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని సూచించారు. రైతులు మరియు భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మండలాల వారీగా తానే స్వయంగా ప్రగతిని సమీక్షిస్తానని,అధికారులు లక్ష్యాలను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి (ఇ=చా), సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు (ఇూణ),అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు పర్యాటక ప్రగతికి రాష్ట్రస్థాయి గుర్తింపు

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుకు ఘన సత్కారం**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పీపుల్స్ న్యూస్)**
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామం వేదికగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.
ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల శిల్పకళా వైభవం రామప్ప దేవాలయం, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు--వేలాడే వంతెన, తెలంగాణ నయాగరాగా ప్రసిద్ధి చెందిన బొగత జలపాతం, ప్రకృతి వనమూలికల నడుమ దట్టమైన గుట్టపై వెలసిన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో ప్రతిభ కనబరుస్తున్న అధికారుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణతో ములుగు జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి అందిస్తున్న సలహాలు, సూచనలు, ఆదేశాలు జిల్లా పర్యాటక ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ గౌరవం జిల్లా అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షించేలా నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

# 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' పై శిక్షణా కార్యక్రమం



**ముధోల్(కుభీర్),సెప్టెంబర్ 26**
కుబీర్ మండల కేంద్రంలోని ప్రజాపరి షత్ కార్యాలయంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ) రూపకల్పనపై శనివారం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భీమారావు,ఎంపీఓ భీమేష్, ఏపీఓ హరిలాల్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలపై విస్తృతంగా వివరించారు. ప్రజల కనీస అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి,వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికల్లో చేర్చే విధానాన్ని ప్రజాపతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా నిధులను ఎలా వినియోగించుకోవాలో సూచించారు.

# కాంగ్రెస్ లో ఈ.. విలేకరి పెత్తనం!

- మండల అధ్యక్షుడిని తప్పుదోవ పట్టిస్తున్న వైనం
- తెరవెనుక స్కెచ్ లు మంత్రి పేరుతో బెదిరింపులు

**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీలో ఈ.. విలేకరి ఆగడాలు శృతి మించుతున్నాయి. విలేకరి ముసుగులో ఉంటూనే కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూరుస్తూ మండల అధ్యక్షుడిని తప్పుదోవ పట్టిస్తూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు పార్టీ వర్గాల్లోనే బలంగా వినిపిస్తున్నాయి.

**- మంత్రి పేరు చెప్పి బెదిరింపులు**
ప్రతి కార్యక్రమంలో ఈ విలేకరే ముందుండి “నేను చెప్పిందే మంత్రి దగ్గర నడుస్తుంది.. మండలంలో నేను చెప్పిందే ఫైనల్” అన్న రీతిలో పెత్తనం చెలాయిస్తున్నాడని సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు. మండల అధ్యక్షుడికి రాంగ్ గైడెన్స్, తప్పుడు సలహాలు ఇస్తూ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నాడని అంటున్నారు.

**అధ్యక్షుడు అభాసుపాలు**
ఈ విలేకరి మాటలు గుడ్డిగా నమ్మి మండల అధ్యక్షుడు అభాసుపాలవుతున్నాడని, దీని వల్ల పార్టీకే నష్టం జరుగుతుందని సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం ఆర్థికంగా పెట్టుబడులు పెట్టి, మంత్రి గెలుపు కోసం కీలకంగా పనిచేసి గెలిపించుకున్నాం. ఈ మధ్యలో వచ్చిన ఈ విలేకరి పెత్తనం ఏంటి? మా మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నాడు. అంతగా పార్టీపై ప్రేమ ఉంటే విలేకరి వృత్తిని మానేసి ఫుల్ టైం పార్టీలోకి వస్తే సరిపోతుంది కదా! అని ఓ సీనియర్ నాయకుడు మండిపడ్డారు.

**స్వార్థం కోసం పార్టీలో చిచ్చు**
మండల అధ్యక్షుడిని అడ్డుపెట్టుకుని తన స్వార్థ ప్రయోజనాల కోసం, తన సెటిల్మెంట్ల కోసం పార్టీలో చిచ్చుపెడుతున్నాడని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. విలేకరి అనే ముసుగులో ఉండి ఒకవైపు అధికారులను బెదిరిస్తూ, మరోవైపు పార్టీలో గ్రూపు తగాదాలు పెడుతున్నాడని చెబుతున్నారు. మొత్తానికి వెంకటాపూర్ కాంగ్రెస్ లో ఈ విలేకరి తీరుతో విభేదాలు భగ్గుమంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా నాయకత్వం, మంత్రి జోక్యం చేసుకుని ఇలాంటి పెత్తందారీ విధానానికి చెక్ పెట్టాలని, పార్టీని కాపాడాలని శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత ప్యాకేజీ టూర్













**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ మరియు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ములుగు గోవిందరావుపేట్, మంగపేట, వెంకటాపురం,వెంకటాపూర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు పర్యాటక ప్యాకేజ్ టూర్ నిర్వహించారు. ఈ ప్యాకేజ్ టూర్ లో 140 మంది విద్యార్థులు విద్యార్థులు ములుగు జిల్లాలోని నూతన కలెక్టరేట్ భవన్ నుండి అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ సంపత్ రావు,డిస్ట్రిక్ట్ టూరిజం నోడల్ ఆఫీసర్ ధర్మానాయక్ జెండా ఊపి ప్యాకేజ్ టూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను మొదట జాకారంలోని శివాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ గా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని, రామప్ప సరసుని ఆ తర్వాత తాడువాయి అభయారణంలోని జలగలంచ పోర్ట్ ను, వ్యూ పాయింట్ని సందర్శించారు వీరికి డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ చరిత్ర పర్యాటక రంగం మరియు ఫారెస్ట్ వివిధ రకాలైన మొక్కల గురించి అటవీ సంపద గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టూరిజం నోడల్ ఆఫీసర్ ధర్మానాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి నాయిని వీరేందర్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, టూరిజం లైసెన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, యువ టూరిజం క్లబ్స్ ఇన్చార్జి ఆఫీసర్స్ డాక్టర్ రహీం మహమ్మద్, కందాల కార్తీక్ రెడ్డి, చరణ్ సింగ్, రవీందర్ నాయక్, శ్రీనివాస్, టూరిజం గైడ్ విజయ్, టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, బద్రు, శ్రీనివాస్, ఫారెస్ట్ గార్డ్ రామకృష్ణ, పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను నల్లబెల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాల లక్ష్మీనారాయణ, నాగేల్లి జ్యోతి, ప్రకాష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, మహేందర్, గోన నరహరి, ఎల్ఐసీ శంకరయ్య, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, అవునూరి కిషోర్ తదితరులతో పాటు స్థానిక నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ



**బాచుపల్లి, సెప్టెంబర్ 26**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు.షఫీని హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బియ్యని శివ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, జలీల్ ఖాన్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎం.డి. జబ్బర్, ఎం.డి. యాసీమ్, ఖయీమ్, అఫాన్, గౌస్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్, హన్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామూనూర్ విమానాశ్రయానికి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయంగా పేరు పెట్టాలి

### ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ



**టేకుమట్ల.సెప్టెంబర్ 26** వరంగల్ మామూనూర్ విమానాశ్రయానికి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయం--వరంగల్ అనే పేరు పెట్టాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కాకతీయుల చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఓరుగల్లు పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా వరంగల్ ప్రాంత చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కాకతీయుల పాలనలో ఓరుగల్లు నగరం కళలు,సాహిత్యం, వాణిజ్యం,శిల్పకళతో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.రామప్ప దేవాలయం,వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట వంటి చారిత్రక కట్టడాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వరంగల్‌కు విమానాశ్రయం పేరు కూడా చారిత్రక గుర్తింపును ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు.మామూనూర్ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు పర్యాటకం,వ్యాపారం, పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించి ఓరుగల్లు కాకతీయ విమానాశ్రయం -- వరంగల్ గా నామకరణం చేయాలని మచ్చ శ్రీకాంత్ మాదిగ కోరారు.

## వాగు దాటుతుండగా వ్యక్తి గల్లంతు



**టేకుమట్ల.సెప్టెంబర్26**పెన్షన్ కోసం వెళ్లి తిరిగి వస్తున్న ఓ వ్యక్తి వాగు దాటుతుండగా నీటిలో గల్లంతైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. టేకుమట్ల మండలం ద్వారకాపేట గ్రామానికి చెందిన చిటికెల రవీందర్‌రెడ్డి పెన్షన్ కోసం ఎంపేడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది.వాగులో నీటి ప్రవాహం,లోతు ఎక్కువగా ఉండటంతో దాటే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. రవీందర్‌రెడ్డికి చెందిన లుంగీ,టవల్ వాగు వద్ద లభించినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు,పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి
- పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్
- ఎన్టీపీసీ సోలార్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక







**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కాంట్రాక్టు కార్మికుల హక్కులను తీవ్రంగా కాలరాస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.
రామగుండం ఎన్టీపీసీ ఐఎఫ్టీయూ (×ఖీఖ) కార్యాలయంలో నిర్వహించిన ఎన్టీపీసీ సోలార్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన నిర్మాణ జనరల్ బాడీ సమావేశానికి ఐఎఫ్టీయూ నాయకుడు ఎండీ సాదిక్ అధ్యక్షత వహించగా, చిలుక శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలతో కూడుకున్నవని విమర్శించారు. వీటి వల్ల కార్మికులకు ఉన్న సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కులకు విఘాతం కలగడమే కాకుండా, పని గంటలను పెంచేందుకు యాజమాన్యాలకు అవకాశం కల్పించారని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకతలో రామగుండం ఎన్టీపీసీ దేశంలోనే ప్రముఖ సంస్థగా నిలిచి అనేక అవార్డులు అందుకుంటున్నప్పటికీ, ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పరిస్థితులు మాత్రం దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో సుమారు 350 మంది శాశ్వత కార్మికులు ఉంటే, 4 వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. శాశ్వత కార్మికులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.
నూతన కార్యవర్గం ఎన్నిక:సమావేశం అనంతరం ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు: ఎండీ సాదిక్,ఉపాధ్యక్షుడు: జి. సురేష్,ప్రధాన కార్యదర్శి: ఎం. రమేష్,సహాయ కార్యదర్శి: సాజిత్,కోశాధికారి: సీహెచ్. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు: ఎం. సతీష్, ఆర్. శివ, పి. సంతోష్, ఏ. రాజు, గణేష్, వి. రమేష్, ఎస్‌డీ. సమీర్, ఎండీ. సాజిద్.ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. రాజన్న, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, జిల్లా నాయకులు తోకల రమేష్, ఐ. రాజేశం, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీం మార్వెల్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



**కుత్బుల్లాపూర్ /గాజులరామారం, సెప్టెంబర్ 26:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీ రోడ్ నెం.1లోని రవీంద్ర స్కూల్ వద్ద టీం మార్వెల్--మార్వెల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో వినాయక భక్తులు, స్థానికులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీం మార్వెల్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక ఉత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నసంతర్పణ విజయవంతానికి సహకరించిన దాతలు, వాలంటీర్లు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ భవేష్ మిశ్రా



**ముధోల్(నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 26** నిర్మల్ పట్టణంలోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈ పాఠశాల భవనాన్ని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంగా (హాస్టల్) వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భవన సముదాయాన్ని పూర్తిగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి గృహంగా మార్చేందుకు అవసరమైన మార్పులు, చేర్పులు మరియు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఈ భవనాన్ని బీసీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ జెడ్పీ పాఠశాలలో ఘనంగా వ్యాసరచన పోటీలు

- మోదీ 25 ఏళ్ల పాలన, జన్మదినం పురస్కరించుకుని నిర్వహణ
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**ముధోల్(తానూర్), సెప్టెంబర్ 26** నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఎల్వీ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పాలన పూర్తి చేసుకోవడంతో పాటు, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. దేశ ప్రగతిలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ తెలంగాణ స్టేజ్--2లో ముందడుగు

- యూనిట్--3 సివిల్ పనులు ప్రారంభం
- 800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మాణం
- 2030 నాటికి పూర్తి చేయడమే లక్ష్యం











**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)** రామగుండం ఎన్టీపీసీ తెలంగాణ స్టేజ్--×× ప్రాజెక్టు నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టులోని యూనిట్--3 సివిల్ పనులకు శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. సూపర్‌క్రిటికల్ సాంకేతికతతో 2,400 మెగావాట్ల తెలంగాణ స్టేజ్--×× విస్తరణలో భాగంగా మొత్తం 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో మూడు యూనిట్లను (యూనిట్--3, 4, 5) నిర్మిస్తున్నారు. సూపర్‌క్రిటికల్ పరిజ్ఞానంతో ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ మెయిన్ ఈపీసీ (ఙూజ) బాధ్యతలను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (దీఎజూ) సంస్థకు అప్పగించారు. దశలవారీ నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం యూనిట్--3 సివిల్ పనులకు శ్రీకారం చుట్టారు.

అధునాతన నిర్మాణ పనులు ప్రస్తుతం ప్రారంభించిన యూనిట్--3 సివిల్ పరిధిలో టర్బైన్ జనరేటర్ (టీ.జీ.) మెయిన్ పవర్ హౌస్, బాయిలర్ ఫౌండేషన్, ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్ (ఈఎస్పీ) వంటి కీలక నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఎయిర్ కూల్డ్ కండెన్సర్‌తో నీటి పొదుపు ఈ ప్రాజెక్టులో పర్యావరణ అనుకూల సాంకేతికతకు పెద్దపీట వేశారు. మెయిన్ ప్లాంట్‌లో నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు 'ఎయిర్ కూల్డ్ కండెన్సర్' (ూజజ) సాంకేతికతను వినియోగిస్తున్నారు. దీనివల్ల నీటి వృథా తగ్గి, సహజ వనరుల పరిరక్షణ సాధ్యమవుతుంది. 2030 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికస్టేజ్--×× లోని మూడు యూనిట్లను దశలవారీగా ప్రారంభించడానికి ఎన్టీపీసీ పక్కా కార్యాచరణ రూపొందించింది. 2030 సెప్టెంబర్ నాటికి ఈ అన్ని యూనిట్లను పూర్తిగా కమిషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. యూనిట్--3 సివిల్ పనులు మొదలవ్వడంతో ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం

- కందుల సంధ్యారాణి
- లేబర్ కోర్టు వద్ద ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**గోదావరిఖని, సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దొరలు, భూస్వాముల పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ అని, ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని గోదావరిఖని లేబర్ కోర్టు సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆమె ఆధ్వర్యంలో జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. నాటి భూస్వాముల బెదిరింపులకు, లాఠీ దాడులకు ఏమాత్రం భయపడకుండా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషి అమూల్యమైనదన్నారు. ఐలమ్మ ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆమె ఆశయాలు, పోరాట చరిత్ర సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరుకొండ అపర్ణ, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్యతో పాటు ముఖ్య నాయకులు అందె రాజ్‌కుమార్, బూడిద హర్ష, నడిగోటు రాజేందర్, కొట్టే నరేష్, వాకులాభరణం వేణు, మీశా వికాస్, చిట్టం అంజి, శిలారపు కళ్యాణ్, బొడ్డుపల్లి రంజిత్, ఆరుకొండ తిరుపతి, జక్కన బాలకిషన్, జక్కుల ప్రవీణ్, ఉప్పల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### డీజీపీ కార్యాలయంలో

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**వీరనారి చాకలి ఐలమ్మ జయంతి**

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్ ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన ధైర్యసాహసపూరిత పాత్రను ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐజీ అడ్మిన్ జె. అన్యోన్య, స్టోర్స్ డీఎస్పీ సత్యనారాయణ, చీఫ్ సెక్యూ



రిటీ ఆఫీసర్ యోగేశ్వరరావు, సీఏఓలు, సూపరింటెండెంట్లు,



ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాప్ నిర్వాహకురాలిపై పీడీ యాక్ట్

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం విక్రయాలకు పాల్పడుతున్నట్లు నమోదైన కేసుల నేపథ్యంలో వేముల సరళపై బోరాబండ పోలీసులు పీడీ యాక్ట్ ఉత్తర్వులు అమలు చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టారు.బోరాబండ బంజారా నగర్‌కు చెందిన వేముల సరళ (సుమారు 45)పై అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి పలు కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పదేపదే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.లైసెన్స్ లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించే వారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని, పదేపదే నేరాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలు డయల్--112కు సమాచారం అందించాలని కోరారు.



# పరిగిలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

**- ఉత్సాహంగా విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ పోటీలు..**



**పరిగి, సెప్టెంబర్ 27 :**
ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా "2047లో తెలంగాణ పర్యాటక రంగంపై నా దృష్టికోణం" అనే అంశంపై పరిగి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్ 2 పాఠశాలలో వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ రూపకల్పన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు తెలంగాణ పర్యాటక రంగం భవిష్యత్తుపై తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాసాలు, పోస్టర్ల రూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన, సృజనాత్మకత తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వంపై ఆసక్తిని పెంపొందించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం. ?ఈ పోటీలలో వ్యాసరచన విభాగంలో పదవ తరగతికి చెందిన ఎస్. భవ్య శ్రీ ప్రథమ స్థానం, కే. అక్షిత ద్వితీయ స్థానం, అసాద్- ఉర్-రెహ్మాన్ తృతీయ స్థానం సాధించారు. అలాగే పోస్టర్ రూపకల్పన విభాగంలో సానియా ప్రథమ స్థానం, టి. పవిత్ర ద్వితీయ స్థానం, కే. యశ్వంత్ కుమార్ తృతీయ స్థానం సాధించారు.?పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎం. అంజయ్య బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం. అంజయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి విద్యా, సాంస్కృతిక సృజనాత్మక కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంఖ్య 2 ప్రధానోపాధ్యాయులు శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనోత్సవం

**- 48 గంటల పాటు కొనసాగిన శోభాయాత్ర..**
**అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తి**















**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 26 (పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్ మహానగరంలో దాదాపు 48 గంటల పాటు కొనసాగిన వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. శనివారం తెలంగాణ సచివాలయం సమీపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉన్నతాధికారులతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో మూడు నెలల ముందుగానే ఉత్సవాల నిర్వహణపై ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేశ్‌ను సుమారు 30 లక్షల మంది, బాలాపూర్ గణేశ్‌ను 15 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు వెల్లడించారు.బందోబస్తులో హైదరాబాద్ సిటీ పోలీసులకు చెందిన 20 వేల మంది సిబ్బందితో పాటు జిల్లాల నుంచి 8 వేల మందికి పైగా అదనపు సిబ్బందిని, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, టీజీఎస్పీ బలగాలను వినియోగించినట్లు తెలిపారు. బందోబస్తు, ఇతర ఏర్పాట్లలో సహకరించిన జీహెచ్ఎంసీ, హైడ్రా, ఆర్అండ్‌బీ, టీజీఎస్‌పీడీసీఎల్, వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర శాఖలకు, పోలీసులకు సహకరించిన ప్రజలు, ఉత్సవ కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.టీజీఐసీసీసీ మల్టీ ఏజెన్సీ వార్‌రూమ్ ద్వారా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయని సీపీ పేర్కొన్నారు. ఊరేగింపుల్లో పేపర్ షాట్స్ వినియోగం వల్ల రోడ్లపై వ్యర్థాలు పేరుకుపోయి వర్షాల సమయంలో ప్రమాదాలకు అవకాశం ఉన్నందున, వాటి వినియోగాన్ని నిషేధించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అన్నదాన వ్యర్థాలు రోడ్లపై వేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అశ్లీల నృత్యాలకు పాల్పడటం వంటి వాటిపై నిర్వాహకులు, ప్రజలు స్వీయ క్రమశిక్షణ పాటించాలని సూచించారు.2027 గణేశ్ ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ఏడాది అనుభవాలపై డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించి ముందుగానే ప్రణాళికలు రూపొందిస్తామని సీపీ తెలిపారు. నిమజ్జన సమయంలో ప్రధాన మార్గాల్లో స్వయంగా పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించిన సజ్జనార్, అనంతరం విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో కలిసి ఉత్సాహంగా స్టెప్పులేసి వారిలో నూతనోత్సాహం నింపారు.

# చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు నేటితరానికి స్ఫూర్తి...

**- సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..**



**పరిగి, సెప్టెంబర్ 27 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, ధైర్యసాహసాల ప్రతిరూపం చాకలి ఐలమ్మ జయంతిని సీపీఎం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... ?తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, భూమి కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయక మని కొనియాడారు. ?నాటి భూస్వామ్య దోపిడీకి, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింద ని గుర్తుచేశారు. ?హక్కుల కోసం పోరాటం: పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులు, మహిళలు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలు తొలగిపోయి, నిజమైన సమానత్వం మరియు సామాజిక న్యాయం సిద్ధించే వరకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహబూబ్, చీమ్న, ప్రభుత్వం, ఎల్లప్ప, బాబు, రాములుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరపాలి

**బాలానగర్ సెప్టెంబర్ 27 (**
:ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి వ్యక్తం చేసిన అభ్యంతరాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన కోరారు.
ఇటీవల 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం, గత పది నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు--పునరుద్ధరణ, ఓటరు నమోదు ఫారం--6లో మార్పులు, ఓటర్ల జాబితాల సమాచార వ్యవస్థ నిర్వహణ వంటి కీలక అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆ కథనం పేర్కొంది. ఫారం--6 మార్పులపై అభ్యంతరాలుకొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం--6లో ప్రత్యేక సవరణలపై కూడా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మదన్ మోహన్ తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం, ఫారం--6లో గత ప్రత్యేక ఓటర్ల జాబితాలో దరఖాస్తుదారుడి పేరు లేదా తల్లిదండ్రులు, తాతముత్తాతల పేర్లు ఉన్నాయా అనే వివరాలను కోరే అంశాన్ని చేర్చారు. ఈ మార్పును చట్టపరమైన నిబంధనలను సవరించకుండా చేయడం సరికాదని కమిషనర్లు అభిప్రాయపడినట్లు నివేదిక వెల్లడించింది.
ఓటర్ల జాబితాలకు సంబంధించిన సమాచేసినట్లు మదన్ మోహన్ తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం, ఫారం--6లో చార వ్యవస్థపై అధికారాల కేంద్రీకరణ జరుగుతోందన్న ఆందోళనలను కూడా ఇద్దరు కమిషనర్లు వ్యక్తం చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు.

ఆదివారం,
సెప్టెంబర్ 27, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎనిమిది అడుగుల కాలభైరవుడు అర్ధరాత్రి ఎడ్లబండి ఆగిపోయిన చోటే ఆలయం! రామారెడ్డి కాలభైరవ క్షేత్రం కథ ఇదే!



పరమ శివుని అత్యంత భీకరమైన, శక్తిమంతమైన, రౌద్ర రూపమే కాలభైరవ స్వరూపం. కాలానికి, మృత్యువుకు అధిపతి కాలభైరవుడు. విశ్వ రక్షణ, ఆలయాల రక్షణ బాధ్యత వహించే కాలభైరవ స్వామి.

**ఎవరీ కాలభైరవుడు?**

"నేను" అనే అహంకారమే మనిషి పతనానికి కారణం అని ఆధ్యాత్మిక తత్వం చెబుతుంది. పురాణ కథనం ప్రకారం, బ్రహ్మదేవునిలో ఏర్పడిన అహంకారాన్ని అణచివేసిన శివుని ఉగ్ర స్వరూపమే కాలభైరవుడు.

శివుని నుంచి ఆవిర్భవించిన కాలభైరవుడు

పరమేశ్వరుని కాలభైరవ స్వరూపం "నాకంటే గొప్పవాడు లేడు" అనే అహంకారం ఎవరిలోనూ ఉండకూడదు అనే గొప్ప సందేశాన్ని అందిస్తాడు. అహంకారాన్ని తొలగించి, ధర్మ మార్గంలో నడిపించే దైవం స్వరూపంగా కాలభైరవుడిని భక్తులు ఆరాధిస్తారు. దేశవ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాల్లో కాలభైరవ స్వామి ఆలయాలున్నాయి. ఈ సందర్భంగా ్యం గురించి తెలుసుకుందాం.

**క్షేత్రపాలకుడు**

హిందూ సంప్రదాయం ప్రకారం ఆలయాలను, దిక్కులను ఆలయ ప్రాంగణాలను రక్షించే శక్తిగా కాలభైరవుడిని భావిస్తారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ నగరానికి ఇతనే ప్రధాన రక్షకుడు. అంతేకాదు అనేక శివాలయాలకు కూడా కాలభైరవుడే రక్షకుడు. దాదాపుగా ప్రతి శివాలయంలోని కాలభైరవుని స్వరూపాన్ని దర్శించుకోవచ్చు.

**పాప విమోచకుడు**

కాలభైరవుడుని భక్తుల భయాలను, బాధలను తొలగించి, వారి పాపాలను నశింపజేసే దైవంగా పూజిస్తారు. ఈ క్రమంలో తెలంగాణ కామారెడ్డి పట్టణంలో వెలసిన కాలభైరవ క్షేత్ర విశేషాలు తెలుసుకుందాం.

రామారెడ్డి కాలభైరవ క్షేత్రం

తెలంగాణలోని కామారెడ్డి పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో వెలసిన ఈ ప్రాచీన కాలభైరవ క్షేత్రం ఎంతో విశిష్టమైనది. ఈ క్షేత్రంలో కాలభైరవుడు స్వయంభువుగా వెలసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**ఆలయ స్థల పురాణం**

ఆలయ స్థల పురాణం ప్రకారం, సుమారు 16వ శతాబ్దంలో కాశీ నుంచి కాలభైరవ స్వామివారి విగ్రహాన్ని ఎడ్లబండిపై తీసుకువస్తుండగా, ఈ ప్రాంతానికి చేరుకునే సమయానికి రాత్రి అయిందట. దీంతో భక్తులు అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. హఠాత్తుగా అర్ధరాత్రి సమయంలో భారీ శబ్దం రావడంతో ఎడ్లబండి విరిగిపోయి, స్వామివారి విగ్రహం అక్కడే నిటారుగా నిలిచిపోయిందని చెబుతారు. ఈ సంఘటన స్వామి వారి సంకల్పంగా భావించిన భక్తులు, ఆ ప్రదేశంలోనే ఆలయాన్ని నిర్మించారని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.

ఎనిమిది అడుగుల కాలభైరవుడు!

గర్భాలయంలో శునకాన్ని వాహనంగా చేసుకున్న సుమారు ఎనిమిది అడుగుల ఎత్తైన కాలభైరవ స్వామి వారి మూలవిరాట్టు భక్తులకు దర్శనమిస్తుంది. స్వామివారి విశ్వరూపాన్ని దర్శించుకోవడం భక్తులకు ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఆలయ ప్రాంగణంలో ఇటీవల శనీశ్వర స్వామి వారి ఆలయాన్ని కూడా నిర్మించారు.

**ఆలయ విశేషాలు**

దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ గుడి నిర్మించారు. ఈ గుడిలోని దిగంబర కాలభైరవుని విగ్రహం సా.శ.13వ శతాబ్ద కాలం నాటిదని చరిత్రకారుల అభిప్రాయం. ఈ గ్రామంలో అష్టభైరవులు వెలసినట్లు అక్కడివారు చెబుతుంటారు. పూర్వం కరువు వచ్చినపుడు కాలభైరవుని విగ్రహానికి పేడ పూసేవారు. తర్వాత ఆ పేడను తొలగించుకోవడం కోసం వర్షాలు బాగా కురిసేవని స్థానిక ప్రజల నమ్మకం. 1974లో దేవాదాయ శాఖ ఈ గుడిని తమ అధీనంలోకి తీసుకుంది. అనంతరం దాతల సహకారంతో 2001లో దేవాలయం నిర్మించి, రేకుల షెడ్డులో ఉన్న స్వామి విగ్రహాన్ని దేవాలయానికి మార్చారు.

# అగస్త్య మహర్షి ప్రతిష్ఠించిన శివలింగం- ప్రొద్దుటూరులో అరుదైన నవగ్రహ మండపం విశేషాలివే!





పరమేశ్వరుడు వెలసిన ఆలయాలలో ఎక్కువ భాగం అతి ప్రాచీన చరిత్ర కలిగినవే అయి ఉండడం విశేషం. వాస్తవానికి ఈశ్వరుడు వెలసిన ప్రతి క్షేత్రానికి ఓ కథ ఉంటుంది. కొన్ని శివాలయాలు విభిన్నమైన నిర్మాణ శైలితో ఆకట్టుకుంటాయి. అలాంటి ప్రత్యేకమైన ఓ శివాలయం ఈ కథనంలో తెలుసుకుందాం.

**అగస్త్యేశ్వరాలయం**

వైఎస్?ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరాలయం చాలా ప్రాచీనమైనది. అతి ప్రాచీన ఈ శివలింగాన్ని అగస్త్య మహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయాన్ని 8వ శతాబ్దంలో చోళుల కాలంలో, అప్పటి పాలకుడైన నంది చోళుడు నిర్మించినట్లుగా ఆలయంలో శాసనాల ద్వారా తెలుస్తోంది. అటు తర్వాత 15వ శతాబ్దంలో విజయనగర సేనాని నరస నాయకుడు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశాడు. ఈ ఆలయం నాలుగు ద్వారాలతో, అరుదైన శిల్పకళతో, ప్రత్యేక పూజా విధానాలతో ప్రసిద్ధి చెందింది.

**స్థల పురాణం**

పరమేశ్వరుని ఆజ్ఞ ప్రకారం కాశీ నుంచి దక్షిణ భారతానికి బయల్దేరిన అగస్త్య మహర్షి, తన దక్షిణదేశ యాత్రలో భాగంగా అనేక ప్రాంతాల్లో శివలింగాలను ప్రతిష్ఠించాడు. అందుకో ఈ ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర లింగం కూడా ఒకటి.

ఆకట్టుకునే ఆలయ నిర్మాణ శైలి

అగస్త్యేశ్వరాలయం 140 అడుగుల పొడవు, 120 అడుగుల వెడల్పు కలిగి నలుదిక్కులా నాలుగు ద్వారాలతో ఉంటుంది. ఇక్కడ ప్రధాన దైవం అగస్త్యేశ్వర స్వామి కాగా, దేవేరి రాజరాజేశ్వరీ దేవి. ఆలయ పునరుద్ధరణలో భాగంగా పశ్చిమాన ఉన్న రాజగోపురంపై అయిదు బంగారు కలశాలను ప్రతిష్ఠించారు. తూర్పున కూడా మరో రాజగోపురం ఉంటుంది. ఉత్తర దక్షిణ రాజగోపురాలపై కూడా బంగారు కలశాలను దర్శించవచ్చు.

ఆలయ విశేషాలుఇక్కడ అగస్త్యేశ్వర స్వామి ఆలయంతో పాటు భ్రమర లింగేశ్వర, సుందరేశ్వర, కోదండరామ ఆలయాలు కూడా వెలసి ఉన్నాయి. అలాగే ప్రత్యేక నవగ్రహ మండపం ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామికి, విడివిడిగా ఆలయాలున్నప్పటికీ రెండు ఆలయాలను కలిపే మండపం మాత్రం ఒకటే ఉండడం విశేషం. గర్భాలయంలో అగస్త్యేశ్వర స్వామితో పాటు వీరభద్ర, వినాయక, కార్తికేయ సన్నిధులు ఉన్నాయి. ఇక్కడ కార్తికేయుడు నెమలి వాహనంపై ఉండడం విశేషం.

అరుదైన నవగ్రహ మండపాలు

అగస్త్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న నవగ్రహ మండపాలు సాధారణంగా ఇతర ఆలయాల్లో ఉండే మాదిరిగా కాకుండా ప్రత్యేకంగా ఉంటాయి. విలక్షణమైన ఇలాంటి నవగ్రహ మూర్తులను ఒక్క కర్ణాటకలో రాష్ట్రంలోనే చూడవచ్చునని అంటారు.

వీరభద్రమూర్తిఅగస్త్యేశ్వర స్వామి ఆలయంలో వెలసి ఉన్న వీరభద్ర స్వామి సమభంగ నిల్చుని దర్శనమిస్తాడు. ఈ స్వామి కాళ్ల కింద మేక తల ఉండడం విశేషం.రససిద్ధి గంటలు

గర్భాలయంలో వెలసి ఉన్న అగస్త్యేశ్వర స్వామి లింగంపై రససిద్ధికి సంబంధించిన గంటలు ఉండటం . ఇది చాలా అరుదైన విశేషం.

**సత్కవులతో సంబంధం**

తెలుగునాట వెలసి ఉన్న కొన్ని ఆలయాలతో కవులకు మంచి సంబంధం ఉంటుంది. కృష్ణాజిల్లా శ్రీకాకుళంలోని ఆంధ్రవిష్ణువు ఆలయంలో శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద రచించాడని అంటారు. అలాగే ఈ ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి ఓ కవికి కూడా సంబంధం ఉన్నట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ క్షేత్ర మహిమకు ముగ్ధుడైన 20 వ శతాబ్దపు కవి సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు తమ గేయకావ్యం 'శివతాండవాన్ని' ఇక్కడే రచించినట్లుగా ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఇందుకు జ్ఞాపకార్థంగా ఆ మహాకవికి ఒక స్మారక చిహ్నాన్ని కూడా ఏర్పాటు చేయడం ఆలయ విశిష్టతకు అద్దం పడుతుంది.ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయ సందర్శన వల్ల దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్వాసం.ఎలా చేరుకోవాలి?ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు వెలసి ఉన్న అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి చేరుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి.మనం కూడా అగస్త్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి శివానుగ్రహాన్ని ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# యువతలో వృద్ధాప్య ఛాయలు - ఇలా సెట్? చేసుకోవాలని నిపుణుల సూచన!



నేటి యువత ఎక్కువగా అలసట, మానసిక ఒత్తిడి, చర్మ సమస్యలు, తక్కువ శక్తి స్థాయిలతో ఇబ్బంది పడుతున్నారు. ఇవి కేవలం సాధారణ ఆరోగ్య సమస్యలు మాత్రమే కావు. ఇవి అకాల వృద్ధాప్యానికి ముందస్తు సంకేతాలు కావచ్చు. ఒకప్పుడు 50 లేదా 60 ఏళ్లు దాటిన తర్వాత మాత్రమే కనిపించే వృద్ధాప్య లక్షణాలు, నేటి మారుతున్న జీవనశైలి కారణంగా యువతలోనే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇందుకు దీర్ఘకాలిక ఒత్తిడి, స్క్రీన్ సమయం పెరగడమే ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. అందువల్ల, వృద్ధాప్య సంకేతాలను నెమ్మదింపజేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒత్తిడి : నిరంతర మానసిక ఒత్తిడి శరీరంలో 'కార్టిసాల్' అనే హార్మోన్ స్థాయిలను విపరీతంగా పెంచుతుంది. ఈ హార్మోన్ హెచ్చుతగ్గుల వల్ల శరీరంలో అంతర్గతంగా అనేక నష్టాలు జరుగుతాయి. ఇది కణాల మరమ్మత్తు ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. చర్మం స్థితిస్థాపకతను తగ్గించి ముడతలు పడేలా చేస్తుంది. తీవ్రమైన జుట్టు రాలడానికి కారణమవుతుంది. అంతేకాకుండా, ఒత్తిడి నిద్రలేమికి దారితీస్తుంది. దీనివల్ల శరీరం రాత్రి వేళల్లో చేసుకునే సెల్ఫ్ రిపేర్ ప్రక్రియ పూర్తిగా దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు.

స్క్రీన్స్ : మొబైల్? ఫోన్లు, లాప్?టాప్?లు, టాబ్లెట్?ల నుంచి వెలువడే బ్లూ లైట్ చర్మం లోపలి పొరల్లోకి చాలా సులభంగా చొచ్చుకుపోతుంది. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉండే కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రోటీన్లను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఫలితంగా, చర్మంపై ముడతలు, మచ్చలు లేదా పిగ్మెంటేషన్ వేగంగా పెరగుతాయని నిపుణులు చెబుతున్నారు.అంతేకాకుండా, రాత్రివేళల్లో స్క్రీన్?లను ఎక్కువగా చూడటం వల్ల నిద్రను నియంత్రించే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తి క్షీణిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది నిద్రలేమికి దారితీసి, వృద్ధాప్య ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందంటున్నారు. అంతేకాదు, గంటల తరబడి స్క్రీన్లను చూడటం వల్ల కళ్లపై ఒత్తిడి పడి డార్క్ సర్కిల్, సన్నని గీతలు ఏర్పడతాయని పేర్కొంటున్నారు.పిల్లల స్నేహం 'టాక్సిక్' బంధంగా మారుతోందా? - పేరెంట్స్? ఈ పనులు చేయాలంట!రెండింటి కలయిక : మానసిక ఒత్తిడి, మితిమీరిన స్క్రీన్ సమయం, ఈ రెండూ తోడైనప్పుడు అకాల వృద్ధాప్య ముప్పు అనేక రెట్లు పెరుగుతుంది. నేటి యువత ఒక ప్రమాదకరమైన జీవనశైలి చక్రంలో చిక్కుకుపోయారు.

ఆఫీసులో ఉద్యోగ ఒత్తిడి మధ్య కంప్యూటర్? స్క్రీన్ల ముందు గంటల తరబడి పనిచేయడం, ఆ తర్వాత ఇంటికి వచ్చాక కూడా విశ్రాంతి లేకుండా మొబైల్స్?లో సోషల్ మీడియా, ఓటీటీ ప్లాట్?ఫారమ్?లపై గడపడం అలవాటుగా మారిపోయింది. దీనివల్ల శరీరానికి కనీస విశ్రాంతి కూడా దొరకడం లేదు. ఫలితంగా, శరీరం, చర్మం అనేవి సహజంగా మరమ్మత్తు చేసుకునే అవకాశాన్ని పూర్తిగా కోల్పోతాయి.నివారణ కోసం ఏమి చేయాలి? :డిజిటల్ డిటాక్స్ : ప్రతిరోజూ కొన్ని గంటల పాటు స్క్రీన్?లకు దూరంగా ఉండాలి. అలాగే, బ్లూ లైట్ ఫిల్టర్? గ్లాసెస్ ఉపయోగించాలి.ఒత్తిడి నిర్వహణ : ప్రతిరోజూ ధ్యానం, యోగా, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.మంచి నిద్ర అలవాట్లు : పడుకోవడానికి ఒక గంట ముందే స్క్రీన్?లకు దూరంగా ఉండాలి. అలాగే, 7 -8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి.పోషకాహారం : ఆకుకూరలు, బెర్రీలు, నట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, ప్రతిరోజూ పుష్కలంగా నీరు తాగాలి.చర్మ సంరక్షణ : క్రమం తప్పకుండా సన్?స్క్రీన్ ఉపయోగించాలి.చీూజు : ఇక్కడ మీకు

# తిన్న తర్వాత నడక మంచిదట! - ఎందుకు? - నడవకపోతే ఏం జరుగుతుంది?



నడక వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలెన్నో. అయితే చాలా మంది భోజనం చేశాక కూర్చోవడం, పడుకోవడం చేస్తుంటారు. కానీ, తిన్న వెంటనే ఇలా చేయడం కంటే 10 నిమిషాల పాటు నడవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే..

ప్రయోజనాలేమిటి? :రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ : భోజనం చేసిన వెంటనే శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. అందుకే, తిన్న తర్వాత నడవడం వల్ల కండరాలు ఆ గ్లూకోజ్?ను శక్తిగా వాడుకుంటాయని అంటున్నారు. దీనివల్ల బ్లడ్ షుగర్ స్పైక్స్ తగ్గుతాయని పేర్కొంటున్నారు. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి చాలా మేలు చేస్తుందని వివరిస్తున్నారు.

జీర్ణక్రియ మెరుగు : నడక వల్ల జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. జీర్ణాశయంలో ఆహారం సులభంగా కదలడానికి, త్వరగా అరగడానికి సహాయపడుతుందని అంటున్నారు.

కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు : చాలామందికి తిన్న తర్వాత కడుపు భారీగా అనిపించడం, గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కాసేపు నడవడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని అంటున్నారు.

యాసిడ్ రిఫ్లక్స్ నివారణ : తిన్న వెంటనే పడుకోవడం వల్ల జీర్ణాశయంలోని ఆమ్లాలు పైకి వస్తాయంటున్నారు నిపుణులు. అయితే నడవడం వల్ల శరీరం నిటారుగా ఉండి, గుండెల్లో మంట లేదా ఎసిడిటీ వచ్చే అవకాశం తగ్గుతుందని చెబుతున్నారు.

బరువు నియంత్రణ : తిన్నాక నడవడం వల్ల శరీరంలో అదనపు క్యాలరీలు ఖర్చవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది బరువు పెరగకుండా చూస్తుందని అంటున్నారు.

తరచూ కండరాల నొప్పులా? - మెగ్నీషియం లోపం కావొచ్చంటున్న నిపుణులు!

నడవకపోతే ఏమవుతుంది? : భోజనం తర్వాత రక్తం అంతా జీర్ణక్రియ కోసం పొట్ట భాగంలోకి కేంద్రీకృతమవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు కదలకుండా కూర్చుంటే మెదడుకు, ఇతర భాగాలకు రక్త ప్రసరణ తగ్గి బద్ధకం, నిద్రమత్తు ఆవహిస్తాయని అంటున్నారు. అదే పది నిమిషాలు నడిస్తే రక్త ప్రసరణ మెరుగై చురుగ్గా ఉంటారని తెలియజేస్తున్నారు.

తిన్న ఆహారం ద్వారా వచ్చిన క్యాలరీలను శరీరం ఖర్చు చేయనప్పుడు, అది కొవ్వు రూపంలో మారి ముఖ్యంగా పొట్ట, నడుము భాగాల్లో పేరుకుపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఒబెసిటీకి దారితీస్తోందని హెచ్చరిస్తున్నారు.

తిన్న వెంటనే రక్తంలో కొవ్వులు కూడా పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. కదలికలు లేకపోవడం వల్ల ఈ కొవ్వులు కరగవు అని అంటున్నారు. ఇది దీర్ఘకాలంలో రక్తనాళాల్లో అడ్డంకులకు, బీపీ పెరగడానికి, గుండె జబ్బులకు కారణం కావచ్చని తెలియజేస్తున్నారు.షుగర్, బీపీ ఉన్నవారికి భోజనం తర్వాత నడక ఓ అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. తిన్న వెంటనే నడవడం వల్ల కండరాలు రక్తంలోని గ్లూకోజ్?ను నేరుగా వాడుకుంటాయి. దీనివల్ల షుగర్ లెవెల్స్ అకస్మాత్తుగా పెరగవు. అలాగే, రక్తప్రసరణను మెరుగుపరిచి బీపీని అదుపులో ఉంచడంతో పాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. అలాగే, షుగర్ ఉన్న వారికి పాదాల రక్షణ చాలా ముఖ్యం. ఇంట్లో, బయట నడిచినా కచ్చితంగా మెత్తటి, సౌకర్యవంతమైన చెప్పులు లేదా షూస్ ధరించాలి. రాత్రి భోజనం తర్వాత నడవడమనేది వీరికి చాలా అవసరం. ఇది రాత్రిపూట వచ్చే ఎసిడిటీని తగ్గించి, ఉదయానికి ఫాస్టింగ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండేలా చేస్తుంది. బీపీ ఎక్కువగా ఉన్నప్పుడు తిన్న వెంటనే నడవొద్దు. కాసేపు విశ్రాంతి తీసుకోవాలి.- శ్రీనివాస్?రావు, జీర్ణకోశ వైద్య నిపుణులుఎలా నడవాలి? :

ఉదయం అల్పాహారం తీసుకున్నాక కంగారుగా కాకుండా ప్రశాంతంగా 10 నిమిషాలు నడవాలని నిపుణులు చెబుతున్నారు

ఆఫీసులో మధ్యాహ్నం భోజనం చేసిన వెంటనే సీట్లలో కూర్చుంటారు. దీనివల్ల పొట్ట చుట్టూ కొవ్వు చేరుతుందంటున్నారు. కాబట్టి, కారిడార్?లో లేదా క్యాంపస్?లో 10 నిమిషాలు తిరగడం మంచిదట.

రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గ్యాస్, ఎసిడిటీ సమస్యలు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. అందుకే, 10 నిమిషాలు నెమ్మదిగా నడవాలని అంటున్నారు. దీనివల్ల నిద్ర కూడా బాగా పడుతుందని చెబుతున్నారు.

తిన్న వెంటనే పరుగుపెట్టడం లేదా వేగంగా నడవడం వల్ల కడుపునొప్పి లేదా జీర్ణ సమస్యలు తలెత్తొచ్చట. జిమ్?కు వెళ్లడం లేదా బరువులు ఎత్తడం వంటివి చేయకూడదని పేర్కొంటున్నారు.ఇది వ్యాయామం కోసం చేసే నడక కాదు. కేవలం తిన్నది అరగడానికి చేసేది కాబట్టి చాలా నెమ్మదిగా, తేలికగా నడవాలని నిపుణులు చెబుతున్నారు. వేగంగా నడిస్తే రక్తం జీర్ణవ్యవస్థకు వెళ్లకుండా కండరాలకు మళ్లుతుందని.. దీనివల్ల గుండెపై ఒత్తిడి పడటమే కాకుండా అజీర్తి చేస్తుందని వివరిస్తున్నారు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# శాంతి భద్రతలు పరిరక్షణలోనే కాకుండా ప్రజాసేవలోనూ పోలీసులు ముందుండాలి

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)



**ఏలూరు, సెప్టెంబరు 26:** స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండులో శనివారం పెదవేగి పోలీసు ట్రైనింగు సెంటరు ఆధ్వర్యంలో 136 మంది శిక్షణ పూర్తిచేసుకున్న స్టైఫండ్రీ క్యాడెటు ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగు ఔట్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విశిష్ట అతిథిగా హాజరు అయ్యి, శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసులు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. మంత్రితో పాటు ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి.అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. శిక్షణ ఇచ్చిన బృందానికి, శిక్షణకాలంలో విధినిర్వహణ, క్రమశిక్షణ, క్రీడలు, ఇండోర్- అవుట్ డోర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ క్యాడెట్లకు మెమెంటో పురస్కారాలను, శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్లకు జ్ఞాపికలను మంత్రి అందజేశారు.క్రమశిక్షణతో కూడిన గౌరవ వందనం, పరేడ్ ప్రదర్శనలు, మార్చ్ ఫాస్ట్‌లు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతతో ప్రజలకు సేవలు అందించేందుకు నూతన పోలీసు కానిస్టేబుళ్లు ఎల్లప్పుడూ అంకిత భావంతో పనిచెయ్యాలని పిలుపు నిచ్చారు. ?పోలీసు శాఖలో ఈ రోజు ఒకగొప్ప పండుగరోజని, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు బీటెక్లు, యంఏ, పిహెచ్డీలు ఇలా ఎన్నో ఉన్నత చదువులు చదివి పోలీసు శాఖను ఎన్నుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మనల్ని చదివించారని ఈ రోజు ప్రభుత్వంలో పోలీసు శాఖలో విధులు నిర్వహించబోతున్నారని, మన తల్లిదండ్రులతో పాటు, దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని అన్నారు. రెవిన్యూ, పోలీసు శాఖలు సమాజంలో గౌరవం, గుర్తింపు ఉందని, వాటిని నిలుపుకుంటూ ప్రజలకు మంచి సేవలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. మన గురువులు మంచి పౌరులను తీర్చిదిద్దితే, మంచి సమాజాలుగా తీర్చిదిద్దే అవకాశం పోలీసు శాఖకు ఉందని, ప్రతి పోలీసు ఆలోచనలు చేసి ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. కఠినమైన శిక్షణను 9 నెలలు పాటు విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రజాసేవకు సిద్ధమైన నూతన కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు.? పోలీసు ఉద్యోగం అనేది కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, ప్రజలు ప్రాణ, మాన, ఆస్తి రక్షణ బాధ్యత వహించే అత్యున్నతమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టాన్ని అమలు చేయడంలో నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ, బాధితులకు తక్షణన్యాయం అందించే విధంగా పోలీసులు పనిచెయ్యాలని సూచించారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతిక నేరాలను అరికట్టేందుకు మంచి టెక్నాలజీ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని అన్నారు. ?రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పోలీసు పోస్టులు భర్తీ చేస్తూ, సంక్షేమానికి, పోలీసు వ్యవస్థ బలోపేతానికి పూర్తిసహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలు పరిరక్షణలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజలు నమ్మకాన్ని చూరగొనాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు విధుల్లో అంకిత భావం, క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజలు పట్ల బాధ్యతాయుత వైఖరి ఎంతో ముఖ్యమని సూచించారు. ఏలూరు జిల్లాలో ట్రైనీ పోలీసులకు మంచి శిక్షణ ఇచ్చిన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలు రక్షణ, శాంతిభద్రతలు పరిరక్షణలో పోలీసులు పాత్రకీలకమని పేర్కొంటూ, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను విధినిర్వహణలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేసేలా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఏ జిల్లాలో విధులు నిర్వహించినను మీరు తెచ్చే మంచి పేరు మన ఏలూరు జిల్లాకు దక్కుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సుదీర్ఘమైన కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రజారక్షణ విధుల్లోకి అడుగు పెడుతున్న శిక్షణార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతలు పరిరక్షణ, నేరనియంత్రణలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు, బాధితులకు తక్షణ న్యాయం అందించే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో పనిచెయ్యాలని సూచించారు. ?నైతిక విలువలు పాటిస్తూ విధినిర్వహణలో రాజీ పడకుండా, రాజ్యాంగబద్ధంగా నైతిక విలువలను కాపాడాలని స్పష్టం చేశారు. ?ఆధునిక సాంకేతికతతో సైబరు నేరాలు, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు నిరంతరం నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి పోలీసుశాఖను ఎన్నుకున్నందుకు మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. సమాజంలో ఏటువంటి జులాయి, పోకిరి అయినను పోలీసు యూనిఫామ్ చూస్తే 95 శాతం తప్పక మార్పువస్తుందని అన్నారు. పోలీసు శాఖ ఎంతో బాధ్యత, ఎన్నో సవాళ్లతో కూడుకున్న దని, ప్రజలు రక్షణ, శాంతిభద్రతలు పరిరక్షణ కు అంకిత భావంతో పనిచెయ్యాలని సూచించా రు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను విధుల్లో సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైనసేవలు అందించి, అందరి మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వై.ప్రసాదరావు, ఏఆర్ ఏఎస్పీ జి.పులిరాజు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, డిఎ స్పి డి.శ్రావణ్ కుమార్, పెదవేగి పోలీసు అధికారులు, పోలీసు ట్రైనింగు శిక్షకులు, పోలీసు అధికారులు, శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్ళుమరియు వారి కుటుంబ, బంధువర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా సమాచార శాఖ, ఏలూరు నుండి జారీచేయడమైనది.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం

- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార బాలికల పోషణపై ప్రత్యేక అవగాహన
- ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార బాలికల పోషణపై అవగాహన పెంపొందించడమే పోషణ మాసం, అంగన్వాడీ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యశీ



**విజయవాడ: సెప్టెంబర్ 26,2026 :** జిల్లాలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని “అంగన్వాడీ ఉత్సవాలు” సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో, పోషణ మాసం, అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడలో జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని మేరీస్టెల్లా కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డిఎంహెచ్ఓ డా.ఎ.శ్రవణ్ బాబు, డిఇఓ ఎల్.చంద్రకళ, నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.కె.శాంతిశ్రీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ ఆ సాధికారత అధికారి రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే గర్భిణీలు సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు.డిఎంహెచ్ఓ డా.ఎ.శ్రవణ్ బాబు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన ఆరోగ్య, పోషకాహార సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు. డిఇఓ ఎల్.చంద్రకళ మాట్లాడుతూ, కౌమార బాలికలు పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాలికలు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి విద్యలో రాణించగలరని తెలిపారు.నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.కె.శాంతిశ్రీ పోషకాహార ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. వివిధ ఆహార పదార్థాల్లో లభించే విటమిన్లు, వాటి ప్రాధాన్యత, ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని వివరించారు.సీమంతాలు, సన్మాన కార్యక్రమాలు పోషణ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని గర్భిణీలకు సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా సుదీర్ఘకాలంగా సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీ చేయడమైనది.

# బధిరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ: సెప్టెంబర్ 26, 2026 :** జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం మరియు సంజ్ఞల భాషా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శనివారం విజయవాడలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ, బధిరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బధిరులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఎటువంటి సంకోచం చెందాల్సిన అవసరం లేదని, వారి అవసరాలు, సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు తాము అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బధిరులు సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ జిల్లా స్థాయి కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని వివిధ బధిరుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరియు డెఫ్ ఎనేబుల్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది బధిరులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా బధిరుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఇద్దరు బధిరులకు టచ్ ఫోన్లు, ఐదుగురికి వినికిడి యంత్రాలు వెరసి రూ.50,000/- విలువ చేసే ఉపకరణాలు అందిచడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాగ్దేవు కామరాజు, జిల్లా అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ ప్రతినిధులు, పాఠశాలల సిబ్బంది, బధిరుల సంఘాల ప్రతినిధులు, ఇన్ఫైట్ ఇండియా సంస్థ ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. బధిరుల సంక్షేమం, వారి హక్కులు, అవసరమైన సహాయ సహకారాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీచేయడమైనది

# రోజువారీ ఆహారంలో ఫైబర్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి ఎందుకంటే.



ఆరోగ్యకరమైన ఆహారంలో ప్రొటీన్లు, విటమిన్లు ఎంత ముఖ్యమో ఫైబర్ కూడా అంతే అవసరం. జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించేందుకు ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే చాలామంది రోజువారీ ఆహారంలో తగినంత ఫైబర్‌ను తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఒక్క సర్వింగ్‌లోనే దాదాపు 5 గ్రాముల ఫైబర్‌ను అందించే కొన్ని సులభమైన ఆహారాలను ఆహార నిపుణులు సూచిస్తున్నారు. సగం అవకాడో, ఒక యాపిల్, ఒక చిలగడదుంప, రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలు, రెండు టేబుల్‌స్పూన్ల పాప్‌కార్న్ గింజలు వంటి సులభమైన ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు తగినంత ఫైబర్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.యాపిల్‌ను తొక్కతోనే తినాలి..అలాగే యాపిల్‌ను తొక్కతో తినడం వల్ల మరింత ఫైబర్ లభిస్తుంది. ఇందులో ఉండే పెక్టిన్ మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ప్రీబయోటిక్ పదార్థంగా ఉపయోగపడుతుంది. తొక్కలో కూడా ఫైబర్ ఉండడంతో దానిని తొలగించకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం లేదా కాల్చి తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు. ఇది పేగుల ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉండే ఆహారాల్లో ఒకటిగా సూచిస్తారు.

అవిసె గింజలు..అవిసె గింజలను కూడా రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల తగినంత ఫైబర్ ను పొందవచ్చు. రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను స్వల్పంగా వేయించి, పొడిగా చేసుకుని తీసుకోవడం ద్వారా ప్రీబయోటిక్ ఫైబర్‌తోపాటు ఆరోగ్యకరమైన ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. మరోవైపు సగం అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు పోషకాలు అధికంగా ఉండే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల సలాడ్లు లేదా ఇతర ఆహారాల్లో అవకాడోను చేర్చుకోవడం మంచిది.పాప్‌కార్న్ కూడా.. ఫైబర్ తీసుకోవడం పెంచుకోవాలనుకునేవారికి పాప్ కార్న్ కూడా ఒక సులభమైన ఎంపికగా సూచిస్తున్నారు. ఇది సంపూర్ణ ధాన్యానికి చెందిన ఆహారం కావడంతో, రెండు టేబుల్ స్పూన్ల గింజలను గాలితో వేడి చేసి తయారు చేస్తే పెద్ద పరిమాణంలో,ఒక యాపిల్, ఒక చిలగడదుంప, రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలు, రెండు టేబుల్‌స్పూన్ల పాప్‌కార్న్ గింజలు వంటి సులభమైన ఆహారాలను తీసుకో వడం వల్ల మనకు తగినంత ఫైబర్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.యాపిల్‌ను తొక్కతోనే తినాలి.సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం లేదా కాల్చి తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు. ఇది పేగుల ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉండే ఆహారాల్లో ఒకటిగా సూచిస్తారు.

అవిసె గింజలు..అవిసె గింజలను కూడా రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల తగినంత ఫైబర్ ను పొందవచ్చు. రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను స్వల్పంగా వేయించి, పొడిగా చేసుకుని తీసుకోవడం ద్వారా ప్రీబయోటిక్ ఫైబర్‌తోపాటు ఆరోగ్యకరమైన ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. మరోవైపు సగం అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు పోషకాలు అధికంగా .అలాగే యాపిల్‌ను తొక్కతో తినడం వల్ల మరింత ఫైబర్ లభిస్తుంది. ఇందులో ఉండే పెక్టిన్ మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ప్రీబయోటిక్ పదార్థంగా ఉపయోగపడుతుంది. తొక్కలో కూడా ఫైబర్ ఉండడంతో దానిని తొలగించకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం కడుపు నిండిన అనుభూతిని కలిగించే చిరుతిండి సిద్ధమవుతుం ది. పేగుల్లోని మంచి బ్యాక్టీరియా ఫైబర్‌ను విచ్ఛిన్నం చేసే సమయంలో కొన్ని ఉపయోగకరమైన పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి వాపును తగ్గించడంలో, రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.ఇది సంపూర్ణ ధాన్యానికి చెందిన ఆహారం కావడంతో, రెండు టేబుల్ స్పూన్ల గింజలను గాలితో వేడి చేసి తయారు చేస్తే పెద్ద పరిమాణంలో,ఒక యాపిల్, ఒక చిలగడదుంప, రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలు, రెండు టేబుల్‌స్పూన్ల పాప్‌కార్న్ గింజలు వంటి సులభమైన ఆహారాలను తీసుకో వడం వల్ల మనకు తగినంత ఫైబర్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.యాపిల్‌ను తొక్కతోనే తినాలి.సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది.తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం లేదా కాల్చి తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు.

అందుకే ఖరీదైన సప్లిమెంట్లపై ఆధారపడడానికి బదులుగా సహజమైన ఫైబర్ ఉన్న ఆహారాలను రోజువారీ మెనూలో చేర్చుకోవడం ఉపయోగకరంగా అవకాడోలో ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# మీ పిల్లలు ఫోన్లను చూస్తూ ఆహారం తింటున్నారా అయితే జాగ్రత్త వైద్యుల హెచ్చరిక



పిల్లలు భోజనం లేదా చిరుతిండి తినే సమయంలో టీవీ, మొబైల్ లేదా ట్యాబ్లెట్ వంటి వాటిని చూడడం ఇప్పుడు చాలా సాధారణంగా మారింది. అయితే ఇలా స్క్రీన్ చూస్తూ తినడం వల్ల పిల్లలు తాము ఎంత ఆహారం తీసుకుంటున్నారో, నిజంగా ఆకలిగా ఉందో లేదో గుర్తించలేకపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్క్రీన్‌పై దృష్టి మళ్లడంతో ఆహారం రుచి, పరిమాణం, కడుపు నిండిన భావన వంటి సంకేతాలను పిల్లలు తక్కువగా గమనిస్తారు. అయితే స్క్రీన్ చూస్తే ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఎక్కువగా తింటారని చెప్పడానికి ఆధారాలు లేవు. పరిశోధనల్లో తక్షణంగా తీసుకునే కేలరీలపై ప్రభావం అన్ని సందర్భాల్లోనూ ఒకేలా కనిపించలేదు. అంటే స్క్రీన్ ప్రభావం పిల్లల ప్రవర్తన, ఆహారం అందుబాటులో ఉండడం, స్క్రీన్‌పై చూస్తున్న కంటెంట్ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.ఎక్కువ ఆహారం తినే చాన్స్..అయితే స్క్రీన్ చూస్తూ తినడం వల్ల ప్రభావం ఆ సమయంలో తీసుకునే ఆహారానికే పరిమితం కాదని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. భోజనం సమయంలో టీవీ చూడడం వల్ల తరువాతి భోజనంలో ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉన్నట్లు 2025లో నిర్వహించిన ప్రయోగాత్మక అధ్యయనాల సమీక్షలో గుర్తించారు. స్క్రీన్‌పై దృష్టి కేంద్రీకరించడం వల్ల పిల్లలు తాము తిన్న ఆహారాన్ని సరిగ్గా గుర్తుంచుకోకపోవడం కూడా దీనికి ఒక కారణంగా ఉంటుందని భావిస్తున్నారు. దీనికి తోడు టీవీ కార్యక్రమాలు, వీడియోలు, ఆటల్లో కనిపించే ఆహార ప్రకటనలు, బ్రాండెడ్ ఆహార పదార్థాలు, రుచికరమైన తినుబండారాల దృశ్యాలు పిల్లల్లో ఆహారం పట్ల ఆసక్తిని పెంచే అవకాశం ఉంది. సమీక్షించిన 35 అధ్యయనాల్లో 27 అధ్యయనాలు ఆహార ప్రకటనలు లేదా ఆహారానికి సంబంధించిన సంకేతాలతో ఎక్కువ ఆహారం తీసుకోవడాన్ని గుర్తించాయి.ఎంత పరిమాణంలో తింటున్నారు.. స్క్రీన్‌తో పాటు ఎలాంటి ఆహారం తింటున్నారు, ఎంత పరిమాణంలో అందిస్తున్నారు అనేదీ ముఖ్యమే. ఉదాహరణకు పిల్లలు అరగంట పాటు కార్టూన్ చూస్తూ పక్కనే పెట్టిన బిస్కెట్లు లేదా చిప్స్‌ను తింటూ ఉంటే, తినడం ఎప్పుడు ప్రారంభమై ఎప్పుడు ముగిసిందో వారికి స్పష్టంగా తెలియదు. ప్యాకెట్ నుంచి నేరుగా తినడం వల్ల పరిమాణంపై నియంత్రణ కూడా తగ్గుతుంది. అలాగే టీవీ ముందు కూర్చున్న ప్రతిసారీ చిప్స్, బిస్కెట్లు, తీపి పానీయాలు లేదా స్వీట్లు ఇస్తూ ఉంటే స్క్రీన్ చూడడం, చిరుతిండి తినడం రెండూ ఒకదానితో ఒకటి అనుసంధానమయ్యే అలవాటుగా మారుతాయి. ఆహార ప్రకటనలు లేదా ఆహారానికి సంబంధించిన దీంతో ఆకలి లేకపోయినా స్క్రీన్ కనిపించగానే తినాలనే కోరిక కలిగే అవకాశం ఉంటుంది.

# చట్టం కేసులో 5 ఏళ్ల జైలు శిక్ష విధించిన గౌరవనీయులైన అదనపు సెషన్స్ న్యాయమూర్తి (నాంపల్లి, హైదరాబాద్)




హైదరాబాద్‌లోని ముషీరాబాద్, రామ్‌నగర్ నివాసి, ప్రైవేట్ ఉద్యోగి అయిన వి. మణికంఠ (27 ఏళ్లు, తండ్రి: వి. శ్యామ్) పై ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు236/2023) లో న్యాయస్థానం శిక్ష విధించింది. సెక్షన్లు 354, 354ఏ, 354బి, 509, 506 మరియు చట్టం సెక్షన్లు 78 11 12 కింద నిందితుడికి 5 ఏళ్ల సాధారణ జైలు శిక్ష మరియు రూ. 9,000 జరిమానా విధించబడింది. 04-06-2023న ఉదయం సుమారు 11:30 గంటలకు, బాధితురాలైన బాలిక (11 ఏళ్లు) తల్లి ఫిర్యాదు చేశారు. తమ ఇంటి పక్కనే నివసించే నిందితుడు మణికంఠ) గత కొన్ని రోజులుగా తన కుమార్తెతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అతను బాలికతో అసభ్యంగా మాట్లాడటం, జుట్టు లాగడం, చేతులు మరియు కాళ్లు పట్టుకుని వేధించడం వంటి పనులు చేసేవాడు. అలాగే, ఆమె దగ్గరకు వచ్చి దుస్తుల గురించి అసభ్య వ్యాఖ్యలు చేసేవాడు; ఎందుకు షార్ట్స్ వేసుకున్నావని అడుగుతూ, దుస్తులు విప్పేసి అలానే తిరగాలని చెప్పేవాడు. అంతేకాకుండా, ఆమె చెంపలను కూడా తాకేవాడు. దీనిపై ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయబడింది మరియు బాధితురాలి వాంగ్మూలాన్ని సెక్షన్ 180 ప్రకారం) నమోదు చేయడానికి కేసును 'భరోసా' కేంద్రానికి పంపారు. బాధితురాలికి మరియు ఆమె కుటుంబానికి సహాయపడేందుకు 'భరోసా' బృందం వివిధ రకాల కౌన్సెలింగ్ పద్ధతులను అందించింది. అదనంగా, నిరంతర ఫాలో-అప్ సెషన్లు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా వారికి నైతిక మరియు మానసిక మద్దతును అందించారు. నిందితుడికి శిక్ష పడటం పట్ల ఆ కుటుంబం ఎంతో సంతోషం వ్యక్తం చేసింది. ఈ కేసులో దర్యాప్తు అధికారి శ్రీ . ప్రసాద్ రెడ్డి మరియు ఇతరుల సమష్టి కృషి ఫలితంగా ఈ తీర్పు సాధ్యమైంది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సాగిన విచారణ ప్రక్రియలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. రాజ్ గోపాల్ రెడ్డి; ప్రత్యేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.జె. రామకృష్ణ; పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. రామ్ రెడ్డి; న్యాయ సలహాదారులు టి. కల్పన మరియు ఎ.ఆర్. హిమ మీనన్; భరోసా బృంద సభ్యులు; కోర్టు విధుల్లో ఉన్న ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ 31046) కె. శివ జ్యోతి, అబిడ్స్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ 9398) బి. సుదర్శన్; అలాగే సమన్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ 9937) జి. శ్రీకాంత్ ఎంతో కృషి చేశారు. భరోసా కేంద్రం ఇన్‌స్పెక్టర్ పి. పద్మతో పాటు, మహిళా భద్రతా విభాగం డాక్టర్ లావణ్య మరియు హైదరాబాద్ మహిళా భద్రతా విభాగం ప్రసన్న లక్ష్మి పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు భరోసా కేంద్రం అధికారులు సమన్వయంతో ఈ కృషిని కొనసాగించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్ గారు, ఈ ప్రక్రియలో పాల్గొన్న వారందరి కృషిని మరియు వారి సమన్వయాన్ని అభినందించారు. సంతకం/-డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ నగరం.

# 10 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు

## 10వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత

- **జిల్లా కలెక్టర్, డాక్టర్ జి. లక్ష్మీశ**

**విజయవాడ: సెప్టెంబర్ 26, 2026.** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నందిగామ, మైలవరం, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో జాబ్ మేళాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సెప్టెంబర్ 28, 2026 (సోమవారం) ఉదయం 9:00 గంటలకు నందిగామ నియోజకవర్గంలోని ఏపీ ఎన్జీవోస్ బిల్డింగ్, గాంధీ సెంటర్, నందిగామలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 29, 2026 (మంగళవారం) ఉదయం 9:00 గంటలకు మైలవరం నియోజకవర్గంలోని డా.జకీర్ హుస్సేన్ డిగ్రీ కాలేజీ, ఇబ్రహీంపట్నంలో జాబ్ మేళా జరుగుతుంది. సెప్టెంబర్ 30, 2026 (బుధవారం) ఉదయం 9:00 గంటలకు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని డిగ్రీ కాలేజీ, జగ్గయ్యపేటలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ప్రతి జాబ్ మేళాకు సుమారు 10 ప్రముఖ కంపెనీలు హాజరై వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు ఈ ఉద్యోగాలకు అర్హులు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుంచి రూ.35,000 వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో రెస్యూమ్/బయోడేటా,, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పాన్ కార్డు కాపీ, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు



నందిగామ జాబ్ మేళా 28.09.2026: 8919951682, 72072 08075

ఇబ్రహీంపట్నం జాబ్ మేళా -- 29.09.2026: 95027757755, 80083 76100

జగ్గయ్యపేట జాబ్ మేళా -- 30.09.2026: 9666815987, 96765 83213

జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముందుగా వెబ్‌సైట్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీ చేయడమైనది.

# జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వలలో



26.09.2024న, జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి దరోజు పద్మ, ఫిర్యాదుదారు నుండి లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా కరీంనగర్యూనిట్ చేతికి చిక్కారు. మెట్‌పల్లి అర్బన్ మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో ప్రతికూల వ్యాఖ్యలు చేయకుండా అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు ఆమె ఈ లంచాన్ని ఆశించారు. ఆమె తన పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల నుండి నెలకు ఒక్కో కేంద్రానికి రూ.1,000 చొప్పున అక్రమంగా డబ్బు డిమాండ్ చేశారు. తదనుగుణంగా, మూడు నెలలకు గాను మొత్తం లంచం మొత్తం రూ.63,000 (రూ.3,00021 కేంద్రాలు)గా నిర్ణయించబడింది. ఈ ట్రాప్ (దాడి) ప్రక్రియలో, సదరు అధికారిణి తన కార్యాలయ ఆవరణ బయట ఫిర్యాదుదారు నుండి రూ.63,000 లంచం మొత్తాన్ని నేరుగా స్వీకరించారు. ఆ లంచం సొమ్మును ఆమె వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. ఇలా, ఆమె తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ, అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు అక్రమంగా లంచాన్ని డిమాండ్ చేసి స్వీకరించారు. అందువల్ల, సదరు అధికారిణిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కరీంనగర్‌లోని కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, మరియుట్విట్టర్ ద్వారా కూడా తెలంగాణ సంప్రదించవచ్చు. బాధితుడు/ఫిర్యాదుదారు పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి 26/9/2పి.ఆర్.ఓ.అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ, హైదరాబాద్.

# అక్రమ బెల్ట్ షాప్ నిర్వాహకురాలు శ్రీమతి వేముల సరళపై పీడీ యాక్ట్ ఉత్తర్వుల అమలు - బోరబండ పోలీసులు



హైదరా బాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్ ఆదేశాల మేరకు, బోరబండకు చెందిన అక్రమ బెల్ట్ షాప్ నిర్వాహకురాలు శ్రీమతి వేముల సరళపై బోరబండ పోలీసులు పీడీ యాక్ట్ ఉత్తర్వులను అమలు చేశారు. బోరబండ, బంజా రా నగర్ నివాసి, సుమారు 45 ఏళ్ల వయసున్న శ్రీమతి వేముల సరళ (భర్త: వి. శ్రీనివాసులు, వృత్తి: గృహిణి) పై 'తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నివారణ చట్టం' (గ్రాణ చాష్) నిబంధనల ప్రకారం పోలీసులు ఈ చర్య తీసు కున్నారు. వేముల సరళ గత కొన్నేళ్లుగా బోర బండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ బెల్ట్ షాపును నిర్వహిస్తూ, మద్యం అక్రమ విక్రయాల కు సంబంధించిన అనేక కేసులలో నిందితురాలిగా ఉన్నారు. ఆమె ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పదేపదే పాల్పడుతుండటంతో ఈ ఉత్తర్వులు అమలు చేయబడ్డాయి. అక్రమ బెల్ట్ షాపులు అనధికార మద్యం విక్రయాలపై హెచ్చరిక బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యక్తులు ఎక్సైజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, సరైన లైసెన్స్ లేకుండా అక్రమ బెల్ట్ షాపులను నిర్వహిస్తూ, అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారందరికీ కఠిన హెచ్చరిక వెంటనే మద్యం అక్రమ విక్రయాలను నిలిపివేయాలి. ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహిస్తూ లేదా అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడితే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి: తెలంగాణ ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేయబడుతుంది. పదేపదే నేరాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ ప్రయోగించబడుతుంది. బెల్ట్ షాపు నిర్వహణకు ఆశ్రయం లేదా స్థలం కల్పించే వ్యక్తులను కూడా నిందితులుగా చేర్చుతారు. బెల్ట్ షాపులు లేదా మద్యం అక్రమ విక్రయాల గురించి తెలిస్తే ప్రజలు 'డయల్ 112' ద్వారా బోరబండ పోలీసులకు సమాచారం అందించాలని కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. జారీ చేసినవారు: స్టేషన్ హౌస్ ఆఫీసర్ , బోరబండ పోలీస్ స్టేషన్.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి - రైతులకు అండగా ఉంటామని భరోసా



**విజయనగరం, సెప్టెంబర్ 26 :** తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రాజాం నియోజకవర్గంలోని వంగర, సంతకవిటి మండలాల్లో రాష్ట్ర మీవీజు, సెర్ప్, సాధికారత శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శనివారం పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. అరసాడ వద్ద దెబ్బతిన్న కాజ్ వే పరిశీలన :తొలుత వంగర మండలం అరసాడ గ్రామం వద్ద వరదలకు కొట్టుకుపోయిన కాజ్ వే రోడ్డును పరిశీలించారు. వంగర - రాజాం ప్రధాన మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో వెంటనే స్పందించిన మంత్రి, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. దెబ్బతిన్న రహదారిని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సంతకవిటలో 7 వేల ఎకరాల వరి ముంపు అనంతరం సంతకవిటి మండలం రామారాయపురం, మంతెన, ఒంజరం గ్రామాల మధ్య ఉన్న సాయ న్న గెడ్డ (గెడ్డ కాలువ) పొంగిపొర్లడంతో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. రామారాయపురం, ఒంజరం, పొదలి, మంతెన, గెడ్డబూరాడపేట, పనసపేట, వాల్తేరు తదితర 12 గ్రామాల పరిధిలో సుమారు 7 వేల ఎకరాల వరి పంట నీట మునిగింది. ప్రతి ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతోందని రైతులు మంత్రికి వాపోయారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ "వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం 5 వేల నుంచి 10 వేల ఎకరాల వరకు నష్టం జరిగి ఉండవచ్చు. వరద తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో నష్టాన్ని నమోదు చేస్తాం. ప్రకృతి విపత్తుల్లో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఈ ప్రాంతంలో రూ. 30 లక్షలతో ఇరిగేషన్ పనులు చేపట్టాం. వరద ముప్పు శాశ్వతంగా తొలగిపోయేలా గెడ్డ కాలువ డీసిల్టేషన్ తో సహా పూర్తి స్థాయి ఇరిగేషన్ పనులు త్వరలో చేపడతాం. 12 గ్రామాలకు శాశ్వత పరిష్కారం కోసం జిల్లా అధికార యంత్రాంగంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాను" అని భరోసా ఇచ్చారు.

# సేవా సంకల్ప్ అభయాన్‌లో అంగన్వాడీ ఉత్సవాలు



**కామవరపుకోట :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభయాన్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ ఎం. విజయలక్ష్మి సూచనల మేరకు కామవరపుకోట 5వ అంగన్వాడీ సెంటర్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు నూతి రాటాలు, బీజేపీ నాయకురాలు ఘంటా మాధవి హాజరయ్యారు. ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలకు ఇచ్చే పోషకాహారం, 7 నెలల నుంచి 3 సంవత్సరాల చిన్నారులకు ఇచ్చే టీహెచ్ఆర్ గురించి, 3 - 5 సంవత్సరాల మధ్య అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లలకు మధ్యాహ్న భోజన వివరాలు, పిల్లల బరువు, ఎత్తు, ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం, ప్రీ స్కూల్ ఆవశ్యకత గురించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ లబ్ధిదారులు, అంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, సెప్టెంబర్ 26 :** యువతకు భరోసా కల్పిస్తూ యువనేత మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర మీవీజు, సెర్ప్, సాధికా రత శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. భవితకు భరోసా కార్యక్రమంలో భాగంగా జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ - గురజాడ విజయనగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కామెంట్స్. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. యువనేత మంత్రి నారా లోకేష్ సుదీర్ఘమైన ఆలోచనతో రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భారీ ఎత్తున కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులతో పెద్ద పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చాం. రానున్న రోజుల్లో రాష్ట్రంలో యువతకు భారీ ఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి."“ప్రతి విద్యార్థి ఏదో ఒక స్కిల్ నేర్చుకోవాలి. మీకు ఏం కావాలో దాన్ని మీరే ఎంచుకోవాలి. ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తోంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత పోటీ పడాలంటే ఖచ్చితంగా మీలో స్కిల్ ఉండాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో యువత ఏఐ కంటే ముందు ఆలోచించాలి."“రూ. 20 కోట్లతో మీవీజు పార్క్ స్కిల్ సెల్‌ను యూనివర్సిటీలో ఏర్పాటు చేశాం. ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థి స్కిల్ నేర్చుకోవాలి,

ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని మంత్రి పిలుపుని చ్చారు. జారీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ ప్రాథమిక నిర్మూలన, ప్రవాస ఆంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రివర్యులు కార్యాలయం

# ఎంఎస్‌ఎమ్ఈ ల బలోపేతానికే ప్రత్యేక పాలసీ




- **మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25 :** ఎంఎస్ఎమ్ఈల బలోపేతానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక పాలసీ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం విశాఖ కన్వెన్షన్ లో ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ డే డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండున్నర సంవత్సరాల కాలంలోనే ఎంఎస్ఎమ్ఈల కోసం ప్రత్యేక పాలసీ తీసుకొచ్చారన్నారు. ఎంఎస్ఎమ్ఈ లను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎమ్ఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని డిపార్ట్మెంట్లతో కోఆర్డినేట్ చేసి ఎంఎస్ఎమ్ఈపార్కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎంఎస్ఎమ్ఈ లను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎంఓయులు కుదుర్చుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. శనివారం విశాఖ కన్వెన్షన్ లో ఎంఎస్ ఎమ్ఈ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో ఒక ఎంపవర్ మెంట్ క్రియేట్ అవుతోంది. ఎంఎస్ఎమ్ఈ పార్కుల ద్వారా ఎన్నికలకు ముందు యువనేత మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలో భాగంగా 20 లక్షల ఉద్యోగాలను కచ్చితంగా క్రియేట్ చేస్తాం" అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఘనంగా ఎన్ ఎస్ ఎస్ డే" వేడుకలు




**కామవరపుకోట, సెప్టెంబర్ 25 :** కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్. ఎస్. ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డా.జి. శ్రీనివాసరావు గారు జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం, లక్ష్యాలు, విధులు మరియు వాలంటీర్స్ చేయవలసిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించా రు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన పోస్టర్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు గారు, ఎన్ ఎస్ ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎస్ సుశ్యలత, ఎస్ జ్యోతి, ఎం విజయ కృష్ణ , పి కల్పన ,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మారథాన్‌లో 44 ఏళ్ల తర్వాత పతకం.. భారత్‌కు డబుల్ సిల్వర్

ఆసియా క్రీడల్లో భారత జోరు.. ఒకే రోజు రెండు రజతాలు టోక్యో: జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో భారత్ పతకాల వేట కొనసాగుతోంది. ఏడో రోజు భారత క్రీడాకారులు రెండు రజత పతకాలు సాధించారు. మారథాన్‌తో పాటు షూటింగ్‌లోనూ రజతాలు దక్కాయి. 44 ఏళ్ల నిరీక్షణకు తెర మారథాన్‌లో సావన్ బర్వాల్ రజత పతకం సాధించి భారత క్రీడలకు అరుదైన ఘనత అందించారు. ఆసియా క్రీడల మారథాన్ విభాగంలో భారత్‌కు 44 ఏళ్ల తర్వాత పతకం రావడం విశేషం. సావన్ ప్రదర్శనతో ఈ విభాగంలో భారత పతకాల నిరీక్షణకు తెరపడింది.షూటింగ్‌లోనూ మెరిసిన భారత త్రయం షూటింగ్‌లో తిలోత్తమా సేన్ (590), విదర్శా కె. వినోద్ (588), ఆషి చౌక్సీ (585)తో కూడిన భారత బృందం రజత పతకం సాధించింది. ముగ్గురి సమిష్టి ప్రదర్శన భారత్‌కు మరో పతకాన్ని అందించింది. మూడు స్వర్ణాలు, 11 రజతాలు, 12 కాంస్యాలతో మొత్తం భారత పతకాల సంఖ్య 26కు చేరాయి. గత ఆసియా క్రీడల్లో భారత్ 28 స్వర్ణ పతకాలు సాధించింది. ప్రస్తుత క్రీడల్లో ఇంకా పలు ఈవెంట్లు మిగిలి ఉండటంతో భారత అథ్లెట్లు మరిన్ని పతకాలపై గురి పెట్టారు.

# షాట్‌పుట్‌లో హ్యాట్రిక్ గోల్డ్ మిస్.. అథ్లెటిక్స్ ఫైనల్లో గుల్వీర్, అనిమేశ్..!

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతక వేటలో దూసుకెళ్తున్నారు. షాట్‌పుటర్ తేజిందర్‌పాల్ సింగ్ తూర్ పసిడి పోరులో హ్యాట్రిక్ కొట్టలేకపోయాడు. వరసగా రెండు సార్లు గోల్డ్ మెడల్ ఒడిసిపట్టిన అతడు.. ఈసారి వెండిని ముద్దాడాడు. 10 వేల మీటర్లలో సిల్వర్ మెడల్ అందుకున్న గుల్వీర్ సింగ్ 1,500 మీటర్లలోనూ ఫైనల్ చేరాడు. అనిమేశ్ కుజుర్ సైతం 200 మీటర్ల పరుగులో సత్తా చాటాడు.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెటిక్స్ జోరు చూపిస్తున్నారు. మిక్స్‌డ్ రీలే, మారథాన్ పరుగులో పతకాలు కొల్లగొట్టిన అథ్లెట్లు.. షాట్‌ఫుట్, స్ప్రింట్స్‌లోనూ మెరిశారు. షాట్‌పుట్‌లో వరసగా రెండుసార్లు గోల్డ్ మెడల్ కొల్లగొట్టిన తజిందర్ పాల్ తూర్ ఈసారి మాత్రం వెండి పతకంతోనే సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో ఇనుప గుండును 20.64 మీటర్ల దూరం విసిరి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. కానీ, తజిందర్‌కు షాకిస్తూ మొహమ్మద్రెజా తయబిసే(ఇరాన్)..20.81 మీటర్ల దూరంతో అగ్రస్థానంలో నిలిచాడు.

**ఫైనల్లో ముగ్గురు**

పురుషుల ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ముగ్గురు అథ్లెట్లు ఫైనల్ చేరారు. 200 మీటర్లలో అనిమేశ్ కుజుర్ అంచనాలు అందుకుంకున్నాడు. నిన్న 100 మీటర్ల పరుగులో తేలిపోయిన అతడు.. శనివారం పట్టుదలతో పరుగు తీసి ఆశలు రేపాడు. ఇక 1,500 మీటర్లలో గుల్వీర్ సింగ్ పసిడి పోరుకు అర్హత సాధించాడు. ఇప్పటికే పది వేల మీటర్లలో రజతంతో మెరిసిన గుల్వీర్.. శనివారం పదిహేను వందల మీటర్లలో 3:45.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని ఫైనల్ బెర్తు పట్టేశాడు.



# పనామాతో పోటాపోటీ.. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆకట్టుకున్న భారత్..!



చరిత్రాత్మక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు గొప్పగా ఆడింది. ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో నిండిన పనామాను సమర్థంగా నిలువరించింది. బెంగళూరులో స్థానిక కంఠీరవం స్టేడియంలో అభిమానుల సందడి నడుమ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది టీమిండియా. రియాన్ విలియమ్స్ ఏకైక గోల్ చేయగా.. ఆపై మెన్ ఇన్ బ్లూ పట్టుదలతో ఆడింది. ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పనామా ఫార్వర్డ్స్‌ను అడ్డుకొని, వారి గోల్ ప్రయత్నాలను తిప్పికొట్టి 1-1తో డ్రా చేసుకుంది.బెంగళూరులో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత జట్టు ఓడినా ఆకట్టుకుంది. ఈమధ్యే ఫిఫా వరల్డ్‌కప్ ఆడిన 44వ ర్యాంకర్ పనామాతో తలపడిన టీమిండియా(138వ ర్యాంక్) బలమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. కంఠీరవం స్టేడియంలో ఆద్యంతం నువ్వానేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో రియాన్ విలియమ్స్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. ఆరంభంలో బంతి పనామా ఆధీనంలోనే ఉండడంతో టీమిండియా గోల్ ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు 41వ నిమిషంలో ప్రత్యర్థి గోల్ కీపర్‌ను బోల్తా కొట్టించిన రియాన్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపగా ఆధిక్యంలోకి వెళ్లింది మెన్ ఇన్ బ్లూ.

# కబడ్డీలో పసిడి కూత.. తొమ్మిదోసారి విజేతగా భారత్..!



ఆసియా క్రీడల కబడ్డీలో భారత జట్టు పసిడి పతకంతో గర్జించింది. మహిళలు స్వర్ణంతో మురిసిన కాసేపటికే పురుషుల జట్టు సైతం కనకంతో యావత్ భారతావనిని పులకింపజేసింది. ఈ మెగా టోర్నీలో ఇప్పటికే ఎనిమిదిసార్లు గోల్డ్ మెడల్ సాధించిన 'మెన్ ఇన్ బ్లూ' మరో విజయంతో తొమ్మిదో పుత్తడిని కొల్లగొట్టింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో ఇరాన్‌ను చిత్తు చేసిన అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాన్ని చేబూని మ్యాట్‌పై పరుగెట్టారు. విజయానందంలో జట్టు సభ్యులు, కోచ్‌లు కేరింతలు కొట్టారు.జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో భారత కబడ్డీ జట్లు పంజా విసిరాయి. కబడ్డీ కూతలో.. ఉడుం పట్టులో తమకు తిరుగులేదని చాటుతూ మహిళలు, పురుషుల విభాగంలో స్వర్ణం కైవసం చేసుకున్నాయి. శనివారం ఫైనల్లో ఇరాన్‌ను చిత్తు చేసి మహిళల జట్టు గోల్డ్ మెడల్ అందుకోగా.. కాసేపట్లోనే పురుషుల జట్టు సైతం పసిడిని ఒడిసిపట్టింది. ఫైనల్లో 40-34తో ఇరాన్‌ను ఓడించిన మెన్ ఇన్ బ్లూ గోల్డ్ మెడల్ అందుకుంది.

**రెండో అర్ధ భాగంలో..**

తొలి అర్ధ భాగంలో 17-18తో వెనకడిన భారత్.. అనంతరం మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తీసుకుంది. కెప్టెన్, రైడర్ సునీల్ కుమార్ ఇరాన్ డిఫెన్స్‌ను ఛేదిస్తూ పాయింట్లు తీసు కొచ్చాడు. దాంతో.. ఇప్పటికే ఎనిమిది సార్లు ఆసియాడ్‌లో విజేతగా నిలిచినరికార్డు స్థాయిలో తొమ్మిదోసారి స్వర్ణాన్ని పట్టేసిం ది. అంతే.. భారత ఆటగాళ్లు మువ్వన్నెల జెండాను పట్టుకొని.. మ్యాట్‌పై పరుగులు తీసి ఈ థ్రిల్లింగ్ విజయాన్ని ఆస్వాదించారు.

# నాకు ఇదే చివరి వరల్డ్‌కప్.. ఆ విషయాన్ని అసలు పట్టించుకోను..!



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌లో ఆడడంపై ఎవరికీ సందేహాలు లేవు. ఫామ్, ఫిట్‌నెస్ రీత్యా పటిష్టంగా ఉన్న విరాట్ మరోసారి భారత జట్టు విజయాల్లో కీలకం అవుతాడని మాజీ ఆటగాళ్లు, అభిమానులు విశ్వసిస్తున్నారు. కెరీర్లో చివరి ప్రపంచకప్ ఆడబోతున్న మాజీ సారథి కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాడు.

శంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌పై దృష్టి సారించిన కోహ్లీ మెగా టోర్నీకి తాను సదా సిద్ధంగా ఉన్నానని అన్నాడు. తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌కు ముందు కోహ్లీ మాట్లాడుతూ తన సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'దేశం తరుపున నేను ఆడబోతున్న చివరి వరల్డ్‌కప్ ఇదే. ఇంతకంటే ప్రేరణ ఇంకేం కావాలి' అని వెల్లడించాడీ రన్ మెషీన్.కెరీర్ చరమాంకంలో ఉన్న విరాట్ కోహ్లీ మరో ప్రపంచకప్ లక్ష్యంగా సాగుతున్నాడు. వన్డేల్లో గొప్పగా ఆడుతున్న విరాట్ 2027 వరల్డ్‌కప్‌లో చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. మెగా టోర్నీకి సన్నాహకంగా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న కోహ్లీ తనకు ఇదే చివరి వరల్డ్‌కప్ అని పేర్కొన్నాడు.

# అనాహత్ సింగ్ స్టన్నింగ్ షో.. స్క్వాష్ ఫైనల్లోకి భారత క్రీడాకారిణి



నగోయా: భారత యువ ప్లేయర్, స్క్వాష్ క్రీడాకారిణి అనాహత్ సింగ్.. తన కెరీర్‌లో అత్యద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఏషియన్ గేమ్స్(ూాంఱఖఅ +ఖఎవం)లో మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో ఆమె ఫైనల్‌కు ప్రవేశించింది. సెమీస్‌లో జపాన్‌కు చెందిన ఆరో నెంబర్ ప్లేయర్ సటోమి వాటానబేపై 3-2 తేడాతో విక్టరీ కొట్టింది. 18 ఏళ్ల భారత ప్లేయర్ అనాహత్ .. అసాధారణ రీతిలో తన గేమ్‌ను ఆడింది. తొలుత రెండు సెట్లను కోల్పోయి 2-0 తేడాతో వెనుకబడ్డ అనాహత్.. ఆ తర్వాత అనూహ్యంగా కోలుకున్నది. ఏకంగా చివరి మూడు సెట్లలో విజయం సాధించి .. ఏషియన్ గేమ్స్‌లో తనకు పతకాన్ని ఖాయం చేసుకున్నది. అనాహత్ 9-11 11-13 12-10 11-6 11-3 స్కోరుతో ప్రత్యర్థిపై గెలిచింది.ఇక భారత జోడి జోష్నా చిన్నప్ప, విలావన్ సెంథిల్ కుమార్.. బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. హాంగ్‌కాంగ్‌కు చెందిన టాంగ్ మింగ్ హాంగ్, లీ కా యి చేతిలో 2-1 (11-10 2-11 11-10) తేడా స్కోరుతో భారత జోడి ఓటమి పాలైంది.

# ఇరాన్‌తో థ్రిల్లింగ్ ఫైనల్.. భారత మహిళల కబడ్డీ జట్టుకు గోల్డ్ మెడల్



నగోయా: ఏషియన్ గేమ్స్ మహిళల కబడ్డీ ఈవెంట్‌లో భారత జట్టుకు స్వర్ణ పతకం దక్కింది. జపాన్‌లో జరుగుతున్న 2026 ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళలు దుమ్మురేపారు. తాజా గేమ్స్‌లో ఇండియాకు ఇది మూడో గోల్డ్ మెడల్ కాగా, ఏషియన్ గేమ్స్‌లో నాలుగోసారి భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. టోకాయి సిజిటన్ జిమ్నాజియంలో ఇవాళ జరిగిన ఫైనల్‌లో ఇరాన్ తీవ్ర పోటీ ఇచ్చింది. హోరాహోరీగా సాగిన తుదిఫైట్‌లో భారత మహిళల జట్టు 37-34 పాయింట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆఖరి నిమిషం వరకు ఇరాన్ తన పోరాట పటిమను ప్రదర్శించింది. చివరకు కబడ్డీ ఫైనల్లో ఇండియా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నది. ఏషియన్ గేమ్స్‌లో ఇండియన్ మహిళల జట్టు అయిదు సార్లు ఫైనల్స్ లో ప్రవేశించగా, నాలుగు సార్లు స్వర్ణ పతకం గెలుచుకున్నది.ఫస్ట్ హాఫ్ టైంలో ఇండియా 22-16 స్కోరుతో ఆధిక్యాన్ని చాటింది. కానీ సెకండ్ హాఫ్‌లో ఇరాన్ అత్యుత్తమ ఆటను ప్రదర్శించింది. సెకండ్ హాఫ్‌లో 18-15 స్కోరుతో ఇరాన్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా.. ఫస్ట్ హాఫ్ లీడ్ వల్ల భారత్‌కు విజయం ఈజీ అయ్యింది. మ్యాచ్ గెలిచిన తర్వాత భారత మహిళల బృందం విక్టరీ ల్యాప్ నిర్వహించింది. జాతీయ గీతం వందేమాతరాన్ని ఆలపించారు. జాతీయ జెండాతో భారత ప్లేయర్లు కోర్టులో పరుగులు తీశారు. ఇప్పటి వరకు ఏషియన్ గేమ్స్‌లో ఇండియాకు మహిళల కబడ్డీలో స్వర్ణ పతకం దక్కింది. కేవలం 2018లో మాత్రం భారత జట్టు సిల్వర్ మెడల్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.




## ప్రియదర్శి కేసీఆర్ పాత్ర చేస్తడో.. లేదోనని భయముండేది : ది ప్యారడైజ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల

నాని హీరోగా నటించిన చిత్రం ది ప్యారడైజ్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్న విషయం తెలిసిందే. దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో మోహన్ బాబు విలన్‌గా నటించగా.. కయాదు లోహర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. ది ప్యారడైజ్‌ను తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాని అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తుండగా.. ప్రత్యేకించి ఈ సినిమాలో వచ్చే కేసీఆర్ పాత్ర శంకరన్నకు తెలంగాణ ప్రజలు బాగా కనెక్ట్ అవుతున్నారు. శంకరన్న పాత్రలో టాలీవుడ్ యాక్టర్ ప్రియదర్శి నటించిన తీరుకు మూవీ లవర్స్ ఫిదా అవుతున్నారు. సక్సెస్ ఈవెంట్‌లో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రియదర్శి కేసీఆర్ మీద రీసెర్చ్ చేసి మరి శంకరన్న పాత్రను చేశాడట. ఇదే విషయమై శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ.. శంకరన్న పాత్రకు ఎవరైతే బాగుంటుందని చాలా వెతికాం. ప్రియదర్శి కేసీఆర్ పాత్రకు పర్‌ఫెక్ట్‌గా ఉంటాడని ఏఐలో డిజైన్ చేసి నాకు చూపించాడు. ఆ తర్వాత నాకు చాలా నమ్మకమొచ్చింది. ప్రియదర్శి ఈ పాత్ర చేస్తడో.. లేదో..? ఏమంటడో తెలియదు అని నాకు భయముండేది. కానీ ప్రియదర్శిని కలిసి చెప్పినప్పుడు వెంటనే ఒకే చెప్పి.. కేసీఆర్ పాత్రకు

## గాంధీ జయంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!




కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల రాసిన అద్భుతమైన పాటలకు సునద్ గౌతమ్ అందించిన స్వరాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే మార్కెట్లోకి విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, టీజర్ మరియు ట్రైలర్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించింది. విజువల్స్ పరంగా సినిమాను అత్యంత సుందరంగా మలిచిన రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ వర్క్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటకలో సాధించిన ఘనవిజయం తరహాలోనే తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రేమకథా చిత్రాన్ని ఆదరిస్తారని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రానా సమర్పణలో కార్తీక్ సుబ్బరాజు గే లవ్‌స్టోరీ 'డోరతీ'.. అక్టోబర్ 2న తెలుగులో గ్రాండ్ రిలీజ్!




ప్రముఖ నటుడు రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 1990ల నాటి నేపథ్యంలో సాగే ఈ కథలో సమాజంలోని పక్షపాతాలు, లింగ సమానత్వం, మరియు జెండర్ రాజకీయాల చుట్టూ తిరిగే విభిన్నమైన, ధైర్యమైన కథాంశాన్ని కార్తీక్ సుబ్బరాజు ఆవిష్కరించారు. టొరంటో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమై ప్రశంసలు పొందిన ఈ చిత్రానికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త బోల్డ్ అండ్ ఎమోషనల్ డ్రామా చిత్రం 'డోరతీ' . ఆస్కార్ అవార్డు విజేత గునీత్ మోంగా నిర్మించిన ఈ చిత్రంలో కీర్తి సురేష్ టైటిల్ రోల్ పోషించగా, సనంత్, రిషికాంత్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే తమిళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తాజాగా తెలుగులోకి రాబోతుంది.

## 'వారణాసి' గ్లింప్స్ ప్లే కాకపోవడంతో ఏడుపొచ్చేసింది.. నాని 'జెర్సీ'లా అరిచేశా: కార్తికేయ



'వారణాసి' గ్లింప్స్‌ను ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే గ్లింప్స్ ప్లే చేయాల్సిన సమయంలో అనూహ్యంగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో వేదికపై ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. భారీ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇలాంటి సమస్య రావడంతో చిత్రబృందం కూడా కాసేపు ఆందోళనకు గురైంది. అప్పటి పరిస్థితిని గుర్తు చేసుకున్న కార్తికేయ.. తనకు నిజంగానే ఏడుపొచ్చేసిందని సరదాగా చెప్పారు. అయితే ఇందులో ఎవరి తప్పూ లేదని, సాంకేతిక సమస్య కారణంగానే గ్లింప్స్ సరిగ్గా ప్లే కాలేదని ఆయన వివరించారు. ఆ తర్వాత ఫార్మాట్ మార్చి గ్లింప్స్‌ను విజయవంతంగా ప్రదర్శించినట్లు తెలిపారు. ఆ సమయంలో తన పరిస్థితిని వివరించడానికి కార్తికేయ చెప్పిన పోలిక ఇప్పుడు అందరినీ నవ్విస్తోంది. నాని నటించిన 'జెర్సీ' సినిమాలో రైల్వే స్టేషన్‌లో భావోద్వేగానికి గురై గట్టిగా అరిచే సన్నివేశం ఉంటుంది. గ్లింప్స్ ప్లే కాకపోయిన సమయంలో తాను కూడా లోపల అదే స్థాయిలో అరిచేశానని కార్తికేయ సరదాగా చెప్పుకొచ్చారు. భారీ సినిమాల కార్యక్రమాలు బయటకు ఎంతో ఘనంగా కనిపించినప్పటికీ.. వాటి వెనుక నిర్మాతలు, సాంకేతిక బృందం ఎంత ఒత్తిడిని ఎదుర్కొంటారో ఈ సంఘటన ద్వారా అర్థమవుతుందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. యాంకర్ సుమతో జరిగిన ఇంటర్వ్యూలో కార్తికేయ తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు విషయాలను కూడా గుర్తుచేసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాల రోజుల నుంచే రాజమౌళితో తన అనుబంధం కొనసాగుతోందని ఆయన చెప్పారు. రాజమౌళి ప్రతి సినిమాకు ముందుగానే విస్తృతంగా రిహార్సల్స్, ప్రణాళికలు ఉంటాయని కార్తికేయ వివరించారు. గ్లోబల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కలయికలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'వారణాసి'. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తుండగా.. ప్రస్తుతం చిత్రబృందం నిర్మాణానంతర కార్యక్రమాల్లో బిజీగా ఉంది. రాజమౌళి సినిమాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎంతో పక్కాగా ప్లాన్ చేస్తారనే విషయం తెలిసిందే. అయితే 'వారణాసి' టైటిల్, గ్లింప్స్ విడుదల కార్యక్రమంలో మాత్రం ఊహించని సాంకేతిక సమస్య చిత్రబృందానికి కాసేపు గుబులు పుట్టించింది. తాజాగా నిర్మాతల్లో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఓ ఇంటర్వ్యూలో ఆ సంఘటనను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.

## హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవి కొత్త మల్టీప్లెక్స్..



మెగాస్టార్ చిరంజీవి సినిమాలతోనే కాకుండా థియేటర్ వ్యాపారంలోనూ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. ఆసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌లో భారీ స్థాయిలో మల్టీప్లెక్స్ నిర్మాణానికి ఆయన భాగస్వామ్యం కావడం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద తెరను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నారనే వార్త బయటకు వచ్చినప్పటి నుంచి నగరంలోని సినీ అభిమానుల్లో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మించనున్న ఈ భారీ మల్టీప్లెక్స్ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ఈలోగా హైదరాబాద్‌లో మరో మల్టీప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆసియన్ సినిమాస్, చిరంజీవి నిర్ణయించినట్లు తాజా సమాచారం. ఈ కొత్త మల్టీప్లెక్స్‌కు 'ఆసియన్ మెగాస్టార్ సినీప్లెక్స్' అనే పేరు పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి 2027 సందర్భంగా ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ.. ఈ వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని కుషాయిగూడ ప్రాంతంలో ఉన్న టల్లూరి థియేటర్లను ఆసియన్ సినిమాస్, చిరంజీవి భాగస్వామ్యం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న థియేటర్లను ఆధునిక హంగులతో పునరుద్ధరించి, కొత్త రూపంలో ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. పాత థియేటర్లను పూర్తిగా ఆధునీకరించి మల్టీప్లెక్స్ తరహాలో మార్చడం, ప్రేక్షకులకు మెరుగైన ధ్వని, చిత్ర ప్రదర్శన అనుభూతిని అందించేలా సాంకేతిక మార్పులు చేయడం వంటి పనులు చేపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## 'లవ్ అండ్ వార్'.. విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ రిలీజ్!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'లవ్ అండ్ వార్'. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల షూటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి తాజాగా విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో విక్కీ కౌశల్ చేతిలో సిగరెట్, లైటర్‌తో ఎంతో సీరియస్‌గా, ఇంటెన్స్‌గా చూస్తున్న లుక్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. నజరే మిలేంగీ, లేకిన్ హటేంగీ నహీ (చూపులు కలవొచ్చు.. కానీ పక్కకు తప్పుకోవు) అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. భన్సాలీ చిత్రాల్లో ఉండే ప్రత్యేకమైన గ్రాండియర్, పాత్రల తీవ్రత ఈ లుక్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్ ఆర్మీ ఆఫీసర్లుగా నటిస్తుండగా, వారిద్దరి మధ్య అలియా భట్ పాత్రతో ముడిపడి ఉన్న ఒక బలమైన ట్రాయంగిల్ కథాంశంతో ఇది తెరకెక్కుతోందని తెలుస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసుకుంటోంది. రణ్‌బీర్, అలియా మరియు విక్కీ పాత్రల ఫస్ట్ లుక్స్ సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరింత పెంచేశాయి. ఈ మోస్ట్ అవైటెడ్ విజువల్ వండర్ 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com